
విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్
చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 231 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 21 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 231 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 21 SATURDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం: సీఎం చంద్రబాబు

ఒంగోలు: ప్రతి నెల ఒకటో తేదీన 'పేదల సేవలో' కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు పేదల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని సహాయం అందించాలని సూచించారు.'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో సీఎం పర్యటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై స్థానికులతో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో జగన్ పర్యటనలో పరదాలు కట్టేవారు. డ్వాక్రా సంఘాల మహిళలను లాక్కుని వచ్చేవారు. మహిళలు రాకపోతే పింఛన్, రేషన్ కోత విధించే పరిస్థితి. వైకాపాని భూస్థాపితం చేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. అందుకే గతంలో ఎన్నడూ చూడని విధంగా కూటమికి విజయం కట్టబెట్టారు.



ఇచ్చిన మాట ప్రకారం ఏప్రిల్ నుంచి పింఛన్ అందిస్తున్నాం" అని వివరించారు.

# సీఎంగా ఉండి అబద్ధాలా ?



## రెండు నెలలు ఎందుకు లేటు ?లడ్డూ వివాదంపై జగన్ ప్రశ్నలు..!

అమరావతి:ఏపీలో తాజాగా సీఎం చంద్రబాబు లేవనెత్తిన తిరుమల లడ్డూ వివాదంపై వైసీపీ అధినేత జగన్ ఇవాళ ఘాటు కౌంటర్ ఇచ్చారు. సీఎంగా ఉంటూ అబద్దాలు చెప్పడం ధర్మమా అని ఆయన్ను ప్రశ్నించారు. దేవుడిని రాజకీయాలకు వాడుకోవాలన్న దుర్మార్గ మనస్తత్వం చంద్రబాబుది అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో వైఫల్యం, వరదల్లో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జత్వానీ వివాదంతో పాటు లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని చంద్రబాబు జగన్ తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు 100 రోజుల్లో చేసిన మోసాలు చాలా ఉన్నాయని జగన్ ఆరోపించారు. (మిగతా 4వ పేజీలో)

# అంత తక్కువ ధరకు నాణ్యమైన నెయ్యి ఎలా ఇస్తారు?: తితిదే ఈవో



తిరుమల: తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోన్న వేళ తితిదే ఈవో శ్యామలరావు స్పందించారు. "శ్రీవారి లడ్డూ నాణ్యతపై కొంతకాలంగా ఫిర్యాదులు వస్తున్నాయి.నాణ్యతపై పోటు సిబ్బందితో మాట్లాడాను. వారు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. లడ్డూ నాణ్యతగా ఉండాలంటే.. నెయ్యి నాణ్యంగా ఉండాలని చెప్పారు. నెయ్యి నాసిరకంగా ఉందని గుత్తేదారుకు చెప్పాం.నెయ్యిలో నాణ్యతా లోపాన్ని నేను కూడా గమనించాను. నెయ్యి నాణ్యత నిర్ధరణకు తితిదేకు సొంత ప్రయోగశాల లేదు. నెయ్యి నాణ్యతపై అధికారులు గతంలో పరీక్షలు చేయలేదు. నాణ్యత నిర్ధరణ కోసం బయట ల్యాబ్స్‌పై ఆధారపడాల్సిన పరిస్థితి. రూ.411కే కిలో నెయ్యి సరఫరా చేశారు. నాణ్యమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరు. మేం హెచ్చరించిన తర్వాత గుత్తేదారులు నాణ్యత పెంచారు" అని ఈవో తెలిపారు.

**జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు తేల్చిన ఎన్‌డీడీబీ**

"నాలుగు ట్యాంకర్లలో నెయ్యిని జులై 6న.. 10 ప్రయోగశాలలకు పంపాం. నెయ్యి నాణ్యత నిర్ధరణ కోసం ఎన్‌డీడీబీ ల్యాబ్‌కు పంపాం. ఎన్‌డీడీబీ చాలా ప్రముఖమైనది గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉంది. ల్యాబ్ పరీక్షల్లో నెయ్యి నాణ్యత లేదని, భారీగా కల్తీ జరిగినట్టు నివేదికలు వచ్చాయి. వారంలో ల్యాబ్ నివేదికలు రెండు విభాగాలుగా ఇచ్చారు. నెయ్యి నాణ్యత 100 పాయిం ట్లకు బదులు 20 పాయింట్లే ఉంది. జంతువుల కొవ్వు నెయ్యిలో కలిసినట్టు ఎన్‌డీడీబీ తేల్చింది. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది. నెయ్యి కల్తీ అయ్యిందని తేలిన వెంటనే చర్యలకు ఉపక్రమించాం. ఎలాంటి చర్యలు తీసుకోవా లనే అంశంపై కమిటీ వేశాం. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నాం. నెయ్యి కల్తీ పరీక్ష కోసం బయటకు పంపడం తితిదే చరిత్రలో ఇదే తొలిసారి" అని ఈవో శ్యామలరావు చెప్పారు.

# ముంబయి నటి ఫిర్యాదు.. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ అరెస్ట్



విజయవాడ: బాలీవుడ్ నటి కాదంబరీ జత్వానీపై తప్పుడు కేసు పెట్టిన వ్యవహారంలో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.జత్వానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. సాంకేతిక ఆధారాల సాయంతో వేరే రాష్ట్రంలో ఉన్న విద్యాసాగర్‌ను అరెస్టు చేశారు. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు విద్యాసాగర్ తన స్నేహితుడి మొబైల్ వినియోగించారు. అయినా, సాంకేతికత సాయంతో నిందితుడిని పట్టుకున్నారు. (మిగతా 4వ పేజీలో)

# లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు వైవీ సుబ్బారెడ్డి సిద్ధమా?: లోకేశ

బంగారుపాళ్యం: తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి మంత్రి నారా లోకేశ్ సవాల్ విసిరారు. లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు ఆయన సిద్ధమా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో లోకేశ్ పర్యటించారు. 'ఉత్తమ కార్యకర్త- మన టీడీపీ యువ ఛాంపియన్స్', ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిపారని తెలిసి షాక్



అయ్యా. లడ్డూ తయారీ నెయ్యిలో కల్తీ చేశారని నివేదికలు వచ్చాయి. (మిగతా 4వ పేజీలో)

# వైకాపా అంతమైనట్లే.. సజ్జల, విజయసాయిరెడ్డి కూడా ఉండరు



అమరావతి: తిరుమల లడ్డూలో కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యవహా రంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. "గవర్నర్‌ను కలిసి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తాం. వైకాపా విశ్వసనీయతను కోల్పోయి ంది. వైఎస్ఆర్ మంచి పేరు సాధిస్తే.. జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారు. హామీలు అమలు చేయకుండా గతంలో మోసం చేశారు. రుషికొం డపై ఆయన కబ్జాలు చేశారు. వైఎస్ఆర్‌కు జగన్‌కు పొంతనే లేదు. వైకాపా అంతం అయి నట్లే.. ఆ పార్టీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు. సజ్జల, విజయసా యిరెడ్డి కూడా అందులో ఉండరు. కూటమిప్రభుత్వంఇచ్చిన హామీలు అమలు చేయాలి"అని షర్మిల తెలిపారు

# ప్రభుత్వ సమావేశాలకు హాజరయ్యే అతిథులకు లేపాక్షి కళాకృతులు: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సమావేశాలకు, కార్యక్రమాలకు హాజరయ్యే అతిథులకు లేపాక్షి కళాకృతులను మాత్రమే జ్ఞాపికలుగా ఇవ్వాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను ఆయన పరిశీలించారు. మంగళగిరిలోని పవన్ నివాసానికి లేపాక్షి ప్రతినిధులు కొన్ని కళాకృతులను తీసుకుని వచ్చారు. శ్రీకాళహస్తి పెన్ను, కలంకారీ వస్త్రాలు, నరసాపురం లేసు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలతో చేసి



దశావతారాలు, ధర్మవరం తోలుబొమ్మలు, బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులు, సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్నులు, దుర్గి రాతి బొమ్మలు, అరకు కాఫీ, మంగళగిరి శాలువాలన్నీ వీటిలో ఉన్నాయి. వాటిలో ఎంపిక చేసిన వాటికి గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర, అందులో కళాకృతుల (మిగతా 3వ పేజీలో)

# గత ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం: రమణ దీక్షితులు

తిరుమల: తిరుమల శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై తితిదే మాజీ ప్రధానార్చకులు రమణ దీక్షితులు స్పందించారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యతపై గతంలో ఎన్నోసార్లు తితిదే ఛైర్మన్, ఈవో దృష్టికి తీసుకెళ్లానని.కానీ లాభం లేకపోయిందన్నారు. పవిత్రమైన ఆవు నెయ్యిని కల్తీ చేసి శ్రీవారి ప్రసాదాల్లో వినియోగించడం అపచారమని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో రమణదీక్షితులు మాట్లాడారు."శ్రీవారి ప్రసాదాల నాణ్యతపై ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. నాది ఒంటరి పోరాటం అయిపోయింది. తోటి అర్చకులెవరూ వారి వ్యక్తిగత కారణాల వల్ల ముందుకురాలేదు. దీంతో గత ఐదేళ్లూ నిరభ్యంతరంగా ఈ మహాపాపం జరిగిపోయింది. నెయ్యి పరీక్షలకు సంబంధించిన



ల్యాబ్ రిపోర్టులు చూశాను. నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు అందులో ఉంది. పరిశుభ్రమైన ఆవు పాలతో తయారైన నెయ్యిలో కొవ్వు పదార్థాలు కలిసేందుకు వీలు లేదు. తిరుమలను ప్రక్షాళన చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. దీనికోసం ఎన్నో చర్యలు చేపట్టారు. కర్ణాటకలోని నందిని డెయిరీ నుంచి నెయ్యిని వినియోగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం" అని రమణదీక్షితులు అన్నారు.

# తిరుమల లడ్డూలతో గేమ్స్, కుట్ర ఎక్కడ జరిగింది, రామ జన్మభూమి పూజారి



అమరావతి:తిరుపతి బాలాజీ అంటే ప్రజలకు ఎంతో భక్తి, నమ్మకం ఉందని, ఈ రోజుల్లో దేశ విదేశాల నుండి భక్తులు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకొని లడ్డూ ప్రసాదాలు స్వీకరిస్తున్నానని, అలాంటి తిరుమల లడ్డూల తయారి కోసం జంతువుల కొవ్వు కలపడం చాలా పాపం అని రామజన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామ జన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ డిమాండ్ చేశారు. ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడిన రామ జన్మభూమి ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు జరిగిన పరిశీలనలో చేప నూనె, జంతువుల కొవ్వు తిరుమల లడ్డూల తయారిలో కలిపినట్లు తేలిందని, ఇది సనాతన ధర్మంపై జరిగిన కుట్ర, దాడి అని రామ జన్మభూమి ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ ఆరోపించారు.శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బ తీయడానికి అంతర్జాతీయంగా ఈ కుట్ర జరిగిందా, లేక దేశంలోనే దీనికి భీజం పడిందా అనే విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలని, తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇంకోసారి మరెవ్వరు కూడా తిరుమల దేవస్థానంతో, తిరుమల లడ్డూలతో ఆటలు ఆడుకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రామజన్మభూమి ఆలయం పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మనవి చేశారు.ఎవరైనా తిరుమలలో లడ్డూల పవిత్రను కాపాడటానికి ప్రయత్నిస్తారని, లడ్డూల తయారికి జంతువుల కొవ్వు, చాప నూనె ఉపయోగించడం ఎంతో పాపమని, తప్పు చేసిన వారిని శ్రీ వెంకటేశ్వర స్వామి ఎటువంటి పరిస్థితులను వదిలిపెట్టరని రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ అన్నారు. తిరుమల లడ్డూల తయారిలో గత వైసీపీ ప్రభుత్వంలో జంతువుల కొవ్వు ఉపయోగించారని ఆరోపణలు రావడంతో దేశ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో టీటీడీ మహా ప్రసాదమైన లడ్డుల తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చాపల నానె వంటివి కలగలిసి ఉండొచ్చని గుజరాత్ కు చెందిన నేషనల్ డైరీ డెవలప్ మెంట్ బోర్డ్ కాఫ్ లిమిటెడ్ సంస్థ అనుమానం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై గత జగన్ ప్రభుత్వం పై దేశ, విదేశాల్లోని శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరా చేసిన వారిపైన అప్పటి టీటీడీ బోర్డు కమిటీపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తిరుమల శ్రీవారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# తిరుపతి లడ్డూ వివాదం.. జగన్ పై కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు



అమరావతి: తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు ఉపయోగించారన్న విషయం తాజాగా వెలుగులోకి రావడం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అత్యంత పవిత్రంగా భావించే స్వామివారి లడ్డు అపవిత్రమైందని సాక్షాత్తు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంచలన వ్యాఖ్యలతో దుమారం మొదలైంది.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమలలో ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ చంద్రబాబు చెప్పడం దీనికి సంబంధించి లాబ్ రిపోర్టులు కూడా వెలుగులోకి రావడంతో ఇది హిందువులను హిందూ ధర్మాన్ని కించపరచటమేనని వైయస్ జగన్ టార్గెట్ గా తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పైన కేంద్ర హోం శాఖకు ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి హిందువుల ఆత్మను హత్య చేశారని, హిందువుల మనోభావాలు దెబ్బ తీశారని ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ మండిపడుతూ కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశారు.హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను, ఆలయ పవిత్రతను ఘోరంగా దెబ్బతీశారని, ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి చర్యలకు పాల్పడ్డారని జగన్ మోహన్ రెడ్డి పైన సంచలన ఆరోపణలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకొని జగన్ మోహన్ రెడ్డి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం శాఖకు చేసిన ఫిర్యాదులో వినీత్ జిందాల్ పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ తో పాటు ఏపీ, ఉత్తరప్రదేశ్, డిజిపి లకు కూడా ఈ వ్యవహారం పైన న్యాయవాది ఫిర్యాదు చేశారు.గత సీఎం జగన్మోహన్ రెడ్డి తో పాటు అప్పటి టీటీడీ పాలకవర్గం, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు. అంతే కాదు జగన్ తో పాటుగా ఇందుకు కారకులైన వారిపైన భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 152 ,192, 196,298, 353 సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని న్యాయవాది వినీత్ జిందాల్ డిమాండ్ చేశారుజాతీయ భద్రతా చట్టం ప్రకారం జగన్మోహన్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరి దేశ వ్యాప్తంగా ఈ వ్యవహారం హిందువులకు ఆగ్రహం తెప్పిస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం ఈ వ్యవహారంలో ఏ విధంగా స్పందిస్తుంది అనేది తెలియాల్సి ఉంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఒకే ఎన్నిక... అనేక కోణాలు!

కొన్నేళ్ళుగా చెబుతూ వస్తున్న 'ఒకే దేశం... ఒకే ఎన్నిక' ప్రతిపాదనపై కేంద్రంలోని అధికార బీజేపీ మరో అడుగు ముందుకు వేసింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని కమిటీ ఈ ప్రతిపాదనపై ఇచ్చిన నివేదికను ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం బుధవారం లాంఛనంగా ఆమోదం తెలపడంతో రథం కదిలింది. ఈ ప్రతిపాదనపై ఓ బిల్లును రానున్న పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్టు భోగట్టా. దేశంలో లోక్‌సభకూ, అన్ని రాష్ట్రాల శాసనసభలకూ కలిపి ఒకేసారి ఎన్నికలు జరపడానికి ఉద్దేశించిన ఈ సంక్లిష్ట ప్రతిపాదనపై మొదటి నుంచి భిన్నాభిప్రాయాలు ఉన్నందున తాజా పరిణామాలతో మరోమారు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. పైగా ఈ ప్రతిపాదనకు పార్లమెంట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణలు అవసరం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రతిపాదనను కేంద్రంతో పాటు రాష్ట్రాలూ ఆమోదించాల్సి ఉంటుంది. వెరసి, రాజ్యాంగపరంగానూ, ఆచరణలోనూ అనేక అవరోధాలున్న ఈ ప్రతిపాదనపై రాగల నెలల్లో పెద్దయెత్తున రచ్చ రేగడం ఖాయం. నిజానికి, ఏకకాలంలో ఎన్నికలనేవి కొత్త ఏమీ కావు. గతంలో ప్రత్యేకంగా నియమం, చట్టం లాంటివేమీ లేకున్నా, 1951 – 52లో మొదటి జనరల్ ఎలక్షన్స్ నాటి నుంచి మన దేశంలో లోక్ సభ, రాష్ట్రాల శాసనసభల ఎన్నికలు కలిసే జరుగుతుండేవి. అయితే, కాలవ్యవధి పూర్తి కాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి కథ మారింది. ఏకకాల ఎన్నికల క్యాలెండర్ మారిపోయింది. పదేళ్ళ క్రితం తొలిసారి అధికారంలోకి వచ్చే ముందే బీజేపీ తన మేనిఫెస్టోలో 'ఒకే దేశం... ఒకే ఎన్నిక'ను లక్ష్యంగా పేర్కొంది. అంతకు ముందు సన్నాయినొక్కులు నొక్కినా, బీజేపీ గద్దెనెక్కాక సహజంగానే భారత ఎన్నికల సంఘం ఈ ఆలోచనను సమర్థించింది. అలాగే, లా కమిషన్లు సైతం 1999లో, 2018లో ఈ ఏకకాలపు ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించాలన్నాయి. 2015 నాటి పార్లమెంటరీ స్థాయీ సంఘం ముందు పలు పార్టీలు ఈ ప్రతిపాదనకు మద్దతు నివ్వగా, కొన్ని పార్టీలు మాత్రం వ్యతిరేకించాయి. భిన్నాభిప్రాయాలున్న దీనిపై ఏకాభిప్రాయ సాధన అవసరమని మొదట్లో చెబుతూ వచ్చిన మోదీ సర్కార్, ఆ సంగతి పక్కనపెట్టి ఇటీవల తన అజెండాను ముందుకు నెట్టే ప్రయత్నం చేయడం గమనార్హం. కోవింద్ కమిటీ వేయడం, ఆ కమిటీ ఈ ఏడాది మార్చిలో నివేదిక సమర్పించడం చకచకా జరిగాయి. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు, ఆ వెంటనే రెండో దశలో 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు – ఇలా రెండు దశలుగా 2029 నుంచి 'ఒకే ఎన్నిక' ప్రతిపాదనను అమలు చేయవచ్చని కమిటీ సిఫార్సు చేసింది. ఇప్పుడు కమిటీ నివేదికను క్యాబినెట్ ఆమోదించి, పార్లమెంట్‌లో చట్టం చేయడానికి సిద్ధమవుతోంది. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్రానికి రూ. 4 వేల కోట్లు ఖర్చవుతుందని లెక్క. ఆ యా రాష్ట్రాల పరిమాణాన్ని బట్టి అసెంబ్లీ ఎన్నికలకు అయ్యే ఖర్చు వేరు. ఈ ప్రభుత్వ అధికారిక ఖర్చు కాక, వివిధ పార్టీలు, అభ్యర్థులు చేసే ఖర్చు అనేక రెట్లు. ఏక కాలపు ఎన్నికల వల్ల ఖర్చులు తగ్గుతాయనీ, తరచూ ఎన్నికలతో పాలన కుంటుపడుతున్నందున దాన్ని నివారించవచ్చనీ, ఒకేసారి ఎన్నికలతో ఓటింగ్ శాతం హెచ్చవుతుందనీ సమర్థకుల వాదన. అయితే, ఏకకాలపు ఎన్నికల కోసం పలు రాష్ట్ర అసెంబ్లీలను ముందుగానే రద్దు చేయాల్సి వస్తుంది. రేపు పొద్దున ఒకేసారి ఎన్నికలు పెట్టినా... ఒకవేళ ఎక్కడైనా రాష్ట్ర ప్రభుత్వం పడిపోయి మధ్యంతర ఎన్నికలు వస్తే, కేవలం మిగిలిన కాలవ్యవధికే ఎన్నికల ద్వారా కొత్త ప్రభుత్వాన్ని ఎన్ను కోవాలట. ఇలాంటి ప్రతిపాదనలు వట్టి అర్థరహితం. పైగా, ఇది మరింత ఖర్చుకు దారి తీయడమే కాక, అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం. అలాగే ఏకకాలపు ఎన్నికల వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకుపోయి, జాతీయ అంశాలదే పైచేయి అవుతుందనీ, చివరకు స్థానిక, చిన్నపార్టీలు కనుమరుగై పోతాయనీ భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల ఏకకాలంలో హర్యానా, జమ్మూ– కశ్మీర్, మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు చేయలేమని చేతులె త్తేసిన ఎన్నికల సంఘం రేపు దేశమంతటా ఒకేసారి ఎన్నికలు ఎలా చేయగలుగుతుంది? కొన్ని కోట్ల ఈవీఎంలు, వీవీప్యాట్‌లు, వేల సంఖ్యలో భద్రతా సిబ్బందిని ఏకకాలంలో సమకూర్చుకోవడం సాధ్యమా? దానికయ్యే ఖర్చుతో పోలిస్తే, 'ఒకే ఎన్నిక' వల్ల ఆదా అయ్యేది ఏపాటి? అసలింతకీ కేంద్రంలోని కమలనాథులు ఇప్పుడీ పనిని ఎందుకు భుజాన వేసుకున్నట్టు? అధికార పక్షం సొంత మెజారిటీ ఉన్నప్పుడు ఇట్టే చేయగల పనిని మిత్రపక్షాలపై ఆధారపడిన ప్రభుత్వ హయాంలో తలకెత్తుకున్నదేమిటి? 2015 నాటి ఓ సర్వే ప్రకారం... ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారట. అదే గనక ఆరు నెలల విరామం తర్వాత జరిగితే 61 శాతం మందే ఒకే పార్టీకి ఓటు వేస్తారట. దేశమంతటా 'డబుల్ ఇంజన్ సర్కార్'కై తహతహలాడుతున్న బీజేపీ ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని భావిస్తూ ఉండవచ్చు. కానీ, వైవిధ్యానికి నెలవైన సమాఖ్య వ్యవస్థలో కృత్రిమంగా ఏకకేంద్రక స్వభావాన్ని జొప్పించడమే ఇదంతా అని విమర్శ. ఎవరి రాజకీయ, సైద్ధాంతిక వైఖరులు ఏమైనా అనేక అంశాలపై ప్రభావం చూపే ఈ ప్రతిపాదనకు తొందరపడితే సరిపోదు. కాగితంపై అందంగా కనిపించే ఆలోచనకు సైతం ఆచరణలో ఉండే ఇబ్బందులను గమనించాలి. వ్యతిరేకుల వాదన వినాలి. సహేతుకమైన వారి సందేహాల్ని తీర్చాలి. లేదంటే ప్రజాస్వామ్యానికే అర్థం లేదు.

# పచ్చదనాన్ని పెంచితే ఆరోగ్యంగా ఉంటాం...



రామసముద్రం. సెప్టెంబర్ 20 రాయల జర్నలిజం: మండలంలో రెండు పంచాయతీలలో స్వచ్ఛతహి సేవకార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చదనాన్ని పెంచితే మనుషలంతా ఆరోగ్యకరంగా ఉటారని ఎంపీపీ కుసుమ కుమారి,సర్పంచ్ రెడ్డప్ప నాయుడు,పాఠశాల చైర్మన్ కృష్ణప్ప సూచించారు. శుక్రవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ ఊలపాడు మరియు పెద్దకూరపల్లి పంచాయతీల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుసుమ కుమారి,సర్పంచ్ రెడ్డప్ప నాయుడు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ -2024లో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా పంచాయతీలోని వీధుల పక్కన ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొత్తం 50 మొక్కలను నాటి వాటిని పెద్దవి చేసే బాధ్యతను పంచాయతీ సిబ్బందికి అప్పగించడం జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో మొక్కలు ఎక్కువ సంఖ్యలో నాటి పరిరక్షించడం ద్వారా పర్యావరణాన్ని పెంపొందిస్తున్నామ న్నారు. కాలుష్య రహిత పంచాయతీగా పెద్దకూరపల్లి పంచాయతీని తీర్చిదిద్దడమే లక్ష్య మన్నారు. పంచాయతీ అభివృద్ధిలో అధికారుల సహకారం మరువ లేనిద న్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుందరం,టిడిపి నాయకులు రైస్ మిల్ వెంకటరమణారెడ్డి, కృష్ణప్ప, శ్రీనివాసులు,బిజెపి నాయకుల శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డిసుధాకర్ రెడ్డి, ఏపీవో గౌరీ శంకర్, టెక్నికల్ అసిస్టెంట్ సీనప్ప, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జేఈ రెడ్డి ఈశ్వర్, సచివాలయ సిబ్బంది.

# వైఎస్ జగన్ పై బురద జల్లడమే లక్ష్యంగా ....కూటమి

రాయల్ జర్నలిజం, రాయచోటి, సెప్టెంబర్ 20:-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గడిచిన వంద రోజులుగా వైసిపిపై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని,తాజాగా తిరుమల లడ్డు పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేయడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని వైసిపి అన్నమయ్య జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 100 రోజులుగా చేసింది ఏమీ లేకపోవడంతో ప్రజలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అడుగుతారన్న భయంతోనే తిరుమల లడ్డు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విష ప్రచారానికి తెరలేపారని ఆయన విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడంలో దేశంలో చంద్రబాబుకు మించిన వారు లేరని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి 100 రోజులుగా 100 రకాలుగా వైసీపీపై బురద చల్లడమే పనిగా పెట్టుకుందని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజల్లోకి వెళ్తున్న టిడిపి మంత్రులను,ఎమ్మెల్యేలను,నాయకులను ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీస్తారన్న భయంతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు,చేపనూనె కలిపారంటూ విష ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని విమర్శించారు. కృష్ణా నదికి,బుడమేరుకు వరదలు వచ్చి గండ్లు పడి విజయవాడకు వరదలు రావడంతో పాటు బోట్లు వరదనీటి కొట్టుకొని వచ్చి గేటుకు తగులుకుంటే అది కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్థాయిని మర్చిపోయి దిగజారి తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ జగన్మోహన్ రెడ్డి పై గడిచిన 99 రోజులు బురద చల్లడం కంటే మరింత ఎక్కువగా బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే తిరుమల లడ్డు పేరుతో విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఇలాంటి సమస్యలు ఎక్కడ కనిపించలేదని నిజంగా లడ్డు ప్రసాదంలో




అపవిత్రం కలిగి ఉంటే ఆరోజు చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు. తిరుమల లడ్డుపై ల్యాబ్ రిపోర్ట్ లు అన్నీ కూడా ఈ ఏడాది జూలై మాసంలో నమూనాలు తీసుకొని పరీక్షించిన అనంతరం రిపోర్టులు ఇచ్చిన సమయంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో ఒకసారి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంపై విష ప్రచారం కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే మొదలు పెట్టారని,అంతర్జాతీయ స్థాయిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్న ఇమేజ్ ను తగ్గించాలన్న కుట్రతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డుపై విష ప్రచారం మొదలు పెట్టారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో వచ్చిన రిపోర్టులను పట్టుకొని గడిచిన ఐదేళ్లలో పరిపాలించిన వైసీపీ ప్రభుత్వం లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. లడ్డు ప్రసాదానికి అవసరమైన నెయ్యిని సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఉంటారని,అందులో హెరిటేజ్ వాళ్లు కూడా ఉన్నారనే విషయాన్ని చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి లడ్డు ప్రసాదానికి ఏమైనా నెయ్యి ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల హామీలను ప్రజలు అడక్కుండా తప్పుదోవ పట్టించే కుట్రతోనే తిరుమల లడ్డు పేరుతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చంద్రబాబు మాట్లాడడం సరికాదన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై భక్తులకు ఉన్న నమ్మకాన్ని కోల్పోయే విధంగా,అక్కడ ఉన్న అధికార యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం కుట్రలకు తెర లేపడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్,వైసీపీ నేతలు సుగవాసి శ్యాంకుమార్,కలీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ ,20,ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి పేర్కొన్నారు. శుక్రవారం కమలాపురం నియోజకవర్గం పొడదుర్తి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం వంద రోజుల కార్యక్రమం లో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇది మంచి ప్రభుత్వం వందరోజుల కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అందరికీ తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజుల్లోనే నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరైనా చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అటువంటి వారికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు . అలాగే అవ్వ తాతలకు పెన్షన్ 1000 రూ పెంచి ఒకేసారి 4000రూ ఇవ్వడం జరుగుతోందన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే చెన్నూరు మండలంలో కూడా ఆరు నెలల్లోపు అన్నా క్యాంటీన్ ను ఏర్పాటుకు సన్నాహాలు చేస్తామన్నారు. ల్యాం ల్యాండ్ టైటిలింగ్ ఆక్టివ్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించిందన్నారు . అలాగే చెత్త నుండి సంపద సృష్టించాలని ఎస్ డబ్ల్యూ పిఎస్ ఖాళీ స్థలాలలో పండ్లు కూరగాయలు పండించి కనీసం ఒక గ్రీన్ అంబాసిడర్ జీతం తీయాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 విజన్ లో భాగంగా అందరి భాగస్వామ్యంతో జిల్లా ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకొని ఆ దిశగా అమలు చేస్తామన్నారు. కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూకమలాపురం నియోజకవర్గంలో రూ 16 కోట్లతో ఎంజిఎన్ఆర్ఎస్ పనులు మంజూరు అయ్యాయని సంతోషంగా వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒకటి అమలు చేసుకుంటూ వస్తున్నారన్నారు. అవ్వదాతలకు అండగా నిలబడి ఒకేసారి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచారన్నారు. మెగా డీఎస్సీ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్లో ఆశలు చిగురింప చేశారన్నారు కొప్పర్తి పారిశ్రామిక వాడ అభివృద్ధి కోసం 2000 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందని ప్రతి ఒక్క పట్టాదారుకు పాస్ బుక్ పైన రాజముద్ర తో ముద్రించి ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలవరం కు కేంద్రం నుంచి నిధులు రాబట్టడం చంద్రబాబు నాయుడు గొప్పతనం అన్నారు. డ్వాక్రా మహిళలకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 15 ఆర్థిక సంఘం కింద మంజూరైన నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పాపాగ్నికి కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దక్కిందన్నారు. పొడదుర్తి గ్రామానికి రోడ్లు కాలువకు నిధులు కావాలని కోరగా జిల్లా కలెక్టర్ వెంటనే ఐదు లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి జమ్మలమడుగు మండలం వై కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఆదర్శ అంగన్వాడి కేంద్రం ప్రాంగణంలో తల్లి పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిద్దరూ వై.కొత్తపల్లి ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఎన్ని టన్నుల ఇసుక స్టాక్ పాయింట్ లో ఉంది,రోజుకు ఎన్ని టన్నుల ఇసుక పంపిణీ చేస్తున్నారు వంటి అంశాలపై ఆరా తీశారు. అక్కడి అధికారులు సరిగ్గా సమాధానం చెప్పకపోవడంతో జిల్లా కలెక్టర్ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతనంగా ఆన్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని సచివాలయాల సిబ్బంది ద్వారా అందరికీ తెలిపి ఉచిత ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తహసిల్దారు శివరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# నేడు వరసిద్ధి వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయండి



అమరాపురం రాయల్ జర్నలిజం: మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు ప్రతిష్ఠించిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం నేడు శనివారం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వారు మాట్లాడుతూ పట్టణంలో పురవీధుల గుండా సాంస్కృతిక కళాకారులచే కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తిన భక్తులు వచ్చే అవకాశం ఉందని వారికి అన్నదాన కార్యక్రమం మరియు పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటును పర్యవేక్షిస్తున్నామని వారు ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజలు గణనాథుని నిమజ్జన కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సంపూర్ణత అభియాన్ ర్యాలీ నిర్వహించబడినది




రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె సెప్టెంబర్20: సి ,డి, పి ,ఓ ,వై, పద్మావతి లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి గర్భవతులకు బాలింతలకు తల్లులకు పోషక ఆహారం గురించి తెలియజేయడమైనది పోషకాహారం తీసుకోవడం వలన రక్త ఈయన తను అరికట్టవచ్చునని తెలియజేయడమైనది తల్లి పేరు మీద ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించి చెట్టు నాటడం జరిగినది స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నది సంపూర్ణత అవియాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించబడినది నూరు రోజులు లో భేటీ బచావో బాల్య వివాహములు గురించి సి డి పి ఓ , 1098,112 తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం లక్ష్మీదేవి సర్పంచ్ పాలెం గొల్లపల్లి వెంకటరమణ, ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు

# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన




రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 20:రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు, శుక్రవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి... ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూద్విచక్ర వాహనాలు నడిపే విద్యార్థులు,కచ్చితంగా హెల్మెట్ ధరించి,లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని తొందరపాటు తనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కా వద్దన్నారు. అతివేగంతో అతి జాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితో పాటు ఎదుటివారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. మద్యం తాగి అతివేగంగా ద్విచక్ర వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా వాహనదారులు పాటించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకూడదని తెలిపారు.

# మొక్కలు మానవాళి మనుగడకు మూలాధారము



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 20: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్లు తుమ్మల చంద్రమ్మ, కే. అహల్య, సెక్రటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డి ల ఆధ్వర్యంలో సచివాలయము ఎదుట స్థానిక జడ్పీ హైస్కూల్ నందు మొక్కలునాటారు. ఈ సందర్భంగా సెక్రెటరీ రజనీష్ రెడ్డి సుదర్శన్ రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల నిమిత్తం మొక్కలు మానవాళికి మూలాధారమైనవని అన్నారు. గ్రామాల్లో ఇంటి పరిసరా ప్రాంతాలలో రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడం వల్ల మంచి గాలితో పాటు వాతావరణం అనుకూలంగా ఉండి ప్రజలకు, జంతు జాలము, పక్షులకు కూడా ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు వారి సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, క్లాత్ మిత్రలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# Honorable "Hindi Divas" program: ME O Raghavaiah



Amarapuram Royal Journalism September 20: The program was organized under the chairmanship of Master Esh warappa, the head master of the Hindi Divas program at Halukuru Zilla Paris had High School in the mandal. Mandal Education Officer Raghavaiah attended the program as the chief guest.They said that our national language is Hindi in Devanagari script and suggested that all the students should learn Hindi well and improve their chances in central state government jobs.He said that the national language has become very important as it helps in job skill development in tourism needs across the country. School staff and students participated in the program.

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి



రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 20 ములకలచెరువు : తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్ద తిప్ప సముద్రం మండలం పట్టేము వాండ్లపల్లి పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఆదిమూర్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి కేకు కోసి నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆదిమూర్తి మాట్లాడుతూ దాసరిపల్లి జైచంద్రారెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని ఆయనకు ఇన్చార్జి ప్రకటించడం ద్వారా వడ్డిపల్లి వాసులందరూ పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. తదుపరి కార్యక్రమాలకు కూడా జై చంద్ర రెడ్డి వెంట ఉంటూ ముందుండి నడిపిస్తామని తెలుగుదేశం పార్టీ జెండాను తంబళ్లపల్లో రానున్న రోజుల్లో ఎగరేస్తామని ఆయన పలికారు. కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, చంద్ర,ఆనంద్,అశోక్, అనీల్, గణేష్,జయు,వెంకటేష్, భరత్,నరసింహులు,మహేష్, చిన్న వెంకటరమణ, ఆదినారాయణ, శివశంకర్, రమణ, అంజి, చలపతి, అశ్విత్ పాల్గొన్నారు

# Mandal convener Ganesh paid tribute to deceased surveyor Pawan Kumar

Amarapuram Royal Journalism September 20: Surveyor Pawan Kumar of Tamadepalli village in the mandal died on Thursday night after receiving power supply current short circuit shock while undergoing treatment at Madakasira Government Hospital.After the dead body was brought to his native village, TDP mandal convener Ganesh attended and visited the family members. The dead body was garlanded and paid respects. He said in a statement that they hoped that the death would bring peace to the soul. The incident cast a shadow of sadness in the village.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎంపీడీవో దివ్య



## ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో ఇది మంచి ప్రభుత్వమని ప్రజల నుంచి విశేష స్పందన

## టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం చిన్నమండెం, సెప్టెంబర్ 20: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీవో దివ్య పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలంలోని సచివాలయం-2 నందు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో దివ్య మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లు లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే ప్రతినెల 1వ తేదీన 100% పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్ లు ఒకేసారి వేయి రూపాయలు పెంచి 4000 ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి నెల ఒక్కొక్కరికి 7000 చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే రోజు 4.408 కోట్ల రూపాయలు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్రగా నిలిచిందన్నారు. ప్రతినెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం అన్నదాతలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి అందిస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో చిన్నమండెం మండలంలోని ప్రజలందరూ తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎన్నార్పు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామసముద్రం ఎస్సైని కలిసిన మండల బిజెపి నాయకులు



రామసముద్రం సెప్టెంబర్20 రాయల్ జర్నలిజం: మండల కేంద్రంలోని ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న సి. వెంకటసుబ్బయ్య ను శుక్రవారం బిజెపి మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు రాజకీయ నాయకులు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇంజమ్ ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, నెల్లూరు జిల్లా యువమోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, శేఖర్, మంజునాథ్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సమావేశాలకు హాజరయ్యే అతిథులకు లేపాక్షి కళాకృతులు

(మొదటి పేజీ తరువాయి)

వివరాలతో కూడిన కార్డు ఉంచాలని పవన్ సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, మన రాష్ట్రం తరఫున ఇతర రాష్ట్రాలకు, దేశ రాజధానికి వెళ్లినప్పుడు మర్యాద పూర్వకంగా ఇచ్చే జ్ఞాపికలు లేపాక్షి నుంచే తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులు, కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందని పవన్ స్పష్టం చేశారు. అతిథులకు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు, శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే అందులో 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్ధపరచాలని తన పేషీ అధికారులను ఆదేశించారు. లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను తిలకించిన ఆద్య.. అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. వెంటనే పవన్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమార్తెకు అందించారు.

# సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్న కూటమి నాయకులు

## గో బ్యాక్ ఎంపీటీసీ లు అంటూ నినాదాలు

బి కొత్తకోట (కురబలకోట) రాయల్ జర్నలిజం:-బి కొత్తకోట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం జరగాల్సిన సర్వసభ్య సమావేశాన్ని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. వైసిపి ప్రభుత్వంలో వీరంతా దొంగచాటున ఎంపీటీసీలు అయ్యారనీ, ప్రజల చేత ఎన్నుకోబడిన వారు కాదని వీరు ఎంపీటీసీ సభ్యులుగా అనర్హులని, వీరందరూ వెంటనే రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి ప్రజల చేత ఎన్నుకోబడి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, లేనిపక్షంలో ఈ సర్వసభ్య సమావేశాన్ని ఎప్పుడూ అడ్డుకుంటామని టిడిపి శ్రేణులు హెచ్చరించారు. గత ప్రభుత్వంలో



అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికలు జరపకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ఏకగ్రీవం చేసి ఎంపీటీసీలుగా ఎన్నుకోవడం జరిగిందంటూ టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గో బ్యాక్ ఎంపీటీసీ అంటూ .. నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. దీంతో బి.కొత్తకోట సీఐ రాజారెడ్డి, మొలకలచెరువు సీఐ రాజు రమేష్, పోలీసు బలగాలు భారీగా మోహరించారు.

# మదనపల్లి రాజీవ్ రైతు బజార్ మరమ్మతులకు నిధులు మంజూరుకు చర్యలు

## జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి టి.త్యాగరాజు

రాయల్ జర్నలిజం మదనపల్లి సెప్టెంబర్ 20:మదనపల్లి రాజీవ్ రైతు బజార్ మరమ్మతులకు జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఒక లక్ష రూపాయల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి సిఫారసు చేయడం జరిగిందని, ఈ మేరకు వెంటనే చర్యలు తీసుకున్నారని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి టి. త్యాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మదనపల్లి నందలి రైతుబజార్ ను శుక్రవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ స్వయంగా సందర్శించి చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు జారీ చేయడం జరిగిందన్నారు. సదరు నిధులతో విద్యుత్తు కనెక్షన్స్, గేట్ల మరమ్మత్తులు, రైతు బజార్లో చిన్న చిన్న ప్యాచ్ వర్క్ లను చేపట్టి త్వరితగతిన



పూర్తి చేయడం జరుగుతుందన్నారు. పనులు అన్ని పూర్తయి పూర్తిస్థాయిలో రైతు బజారు సిద్ధం అయిన పిదప మదనపల్లి స్థానిక శాసనసభ్యుల వారి అనుమతితో ప్రారంభోత్సవానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) స్థానిక మండల కేంద్రం కాకుమాను నన్నపనేని వారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు హాజరై పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి కె ఎఫ్ కెనడి ప్రారంభించారు. బాలురు, బాలికలు పలు క్రీడా పోటీలైన అండర్ 14, అండర్బి70 విభాగాలలో, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగ, షటిల్ బ్యాట్మెంటన్, వ్యక్తిగత క్రీడాంశాలలో సెలక్షన్లను మండల స్థాయి ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ ఎం విల్సన్ పర్యవేక్షించారు. మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలకు చెందిన, కాకుమాను, కొమ్మూరు, రేటూరు, గరికపాడు, చిన లింగాయపాలెం, ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. సెలెక్ట్ కాబడిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలకు పంపించడం జరుగుతుందని ఎస్ జి ఎఫ్ కోఆర్డినేటర్ విల్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, కాకుమాను ననపనేని వారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సత్యం, పలు పాఠశాలలో పీడీలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా "అన్న క్యాంటీన్" ప్రారంభం



రాయల్ జర్నలిజం (రాజంపేట)సెప్టెంబర్ 20 : అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో అన్న క్యాంటీన్'' ను ప్రారంభించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జి గౌరవ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం పేదలకు అండగా నిలిచే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 2వ విడతలో 75 అన్న క్యాంటీన్ లను గురువారం సాయంత్రం ప్రారంభించింది. 2వ విడతలో భాగంగా రాజంపేట పట్టణంలో "అన్న క్యాంటీన్" ప్రారంభోత్సవం అట్ట హాసంగా నిర్వహించారు. పట్టణంలోని R&B గెస్ట్ హౌస్ పక్కన ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను రాజంపేట నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గౌరవ శ్రీ సుగావాసి బాల సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి, ప్రజలకు భోజనం వడ్డించి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 100, రెండవ విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించటం జరిగిందన్నారు. పేదల ఆకలి తీర్చి వారికి అన్నీ విధాలుగా అండగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్రంలోనూ రాజంపేట పట్టణంలోనూ అన్న క్యాంటీన్ ను ప్రారంభించామన్నారు. పూటకు కేవలం రూ. 5/- లకే పేదల కడుపు నింపే "అన్న క్యాంటీన్ల" ప్రారంభంతో రాజంపేట ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమం



రామసముద్రం సెప్టెంబర్ 20 రాయల జర్నలిజం. రామసముద్రం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకుకంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈఓ 2 ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు ఆధ్వర్యంలో కంటి డాక్టర్ అర్జున్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 50 మంది పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లుగా గుర్తించారు. అందులో ఇద్దరు పిల్లలకు ఆపరేషన్ చేయాల్సి ఉండగా మిగిలిన విద్యార్థులకు కంటి అద్దాలు అందజేస్తామని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల్లో చాలా మందికి కంటి సమస్యలు పథకంగా ఉన్నట్లు కొట్టించారు. విద్యార్థులు సెల్ ఫోన్ మరియు మనం తినే పదార్థాలు వలన జీన్స్ ప్రభావం వలన తరచూ ఈ సమస్యలు ఎక్కువైతున్నాయని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని మంచి విటమిన్ ఆకు కూరలు కూరగాయలు కోడిగుడ్డు పాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నారాయణస్వామి,ఏఎన్ఎం మాధవి,ఆశా వర్కర్లు ఉష, హసీనా,ధనలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సంక్షోభంలోనూ సంక్షేమ అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం




రాయల్ జర్నలిజం,మార్టూరు, సెప్టెంబర్ 20: సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించి అభివృద్ధికి రెక్కలు తొడిగిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వానిదేనని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం జొన్న తాళి గ్రామంలో ఎన్డీఏ వందరోజుల పాలన ..100 అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటి 100 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ''ఇది మంచి ప్రభుత్వం''అని ప్రజల చేత నిరూపించుకుందన్నారు. 2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100రోజులైందన్నారు. రాష్ట్ర ఖజానాను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసి చూపామన్నారు.రాష్ట్రానికి చంద్రన్న పాలనలో మంచి రోజులు వచ్చాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో పంచాయతీలను నిర్వీర్యం చేసిందని కానీ కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలో పంచాయతీలకు నిధులు కేటాయించి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పంచాయతీలను గ్రామ స్వరాజ్యం దిశగా పయనించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.గత వైసిపి పాలనలో అన్ని రంగాలు వెనుకంజలో ఉన్నాయన్నారు. పరిపాలనను గాలికి వదిలేసి కక్షపూరిత రాజకీయం చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేశారని మండిపడ్డారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచా యతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి రూ. 4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతకు ద్రోహం చేశారన్నారు. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 175 కి పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమరావతికి రూ. 15వేల కోట్లు మంజూరు, పోలవరం నిర్మాణానికి రూ. 12,500కోట్లు కేంద్రం అనుమతి ఇచ్చారన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారిశ్రామిక పార్కులకు రూ. 25వేల కోట్లు పెట్టుబడులు, 75 వేల మంది యువతకు ఉపాధికి కేంద్రం ఆమోదించిందన్నారు. తొలుత జొన్న తాళి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సివిల్ సప్లై డిఎం చంద్రశేఖర్, ఎంపీడీవో నితిన్,ఎమ్మార్వో ప్రశాంతి, గ్రామ సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ, మాజీ ఎంపీటీసీ శివరాత్రి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు,చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంగా ఉండి అబద్ధాలా ?

(మొదటి పేజీ తరువాయి)

మంచి ప్రభుత్వం తమది అని చెప్పుకుంటూ స్టిక్కర్ లు అతికిస్తున్నారని ఆక్షేపించారు. వంద రోజుల్లో సూపర్ సిక్స్ లేదూ..సూపర్ సెవెనూ లేదన్నారు. పాలనా లేదన్నారు. ప్రజలకు చెప్పినవి అన్నీ కూడా అబద్ధాల మూటగా ,చంద్రబాబు దోషిగా నిలబడ్డాడన్నారు. ఎన్నికలకు వెళ్లినపుడు కార్యకర్తలను పంపించి బాగా ప్రచారం చేశారని, చిన్న పిల్లలు కనిపిస్తే 15 వేలు నీకు..నీకు అని అన్నారని జగన్ గుర్తుచేశారు. ప్రతి ఇంటిలో ఏదో ఒకటి చెప్పి దుర్మార్గ ప్రచారం చేశారన్నారు.వంద రోజుల్లో చంద్రబాబు చేసింది మోసం..మోసం.మోసం అని జగన్ విమర్శించారు. అన్ని వ్యవస్థలను చంద్రబాబు తిరోగమనం చేశారన్నారు. పిల్లలకు ఫీజ్ కట్టుకోలేని పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారన్నారు.ఆరోగ్య శ్రీ బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ఎన్నికల కోడ్ వచ్చిన దగ్గర్నుంచి ఇప్పటి వరకు ఒక్క బిల్ క్లియర్ అవ్వలేదన్నారు. 108 సిబ్బందికి జీతాలు లేవన్నారు. అలాగే ఆరోగ్య ఆసరా పట్టించుకున్న నాధుడూ లేడన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చెయ్యడానికి అడుగులు పడుతున్నాయని జగన్ ఆరోపించారు.రైతులు పూర్తి గా రోడ్డున పడ్డారని, ..రైతు భరోసా లేదు, పెట్టుబడి సాయం లేదు, ఉచిత పంటల బీమా లేదని జగన్ విమర్శించారు. తమ దగ్గర బంధువులు అయిన సంస్థలపై దాడులు చేసారని పోలీసు అధికారులను నటి జత్వానీని అడ్డు పెట్టుకుని సస్పెండ్ చేశారని జగన్ ఆరోపించారు. వరదల సమయంలో అలెర్ట్ ఉన్నా కూడా చంద్రబాబు సమీక్ష చెయ్యలేదన్నారు. అలా చేసి ఉంటే 60 మంది చనిపోయే అవకాశం ఉండకపోయేదన్నారు. విజయవాడ వరదలు , ఏలేరు వరదలు మానవ తప్పిదమే అన్నారు.బోట్లతో ప్రకాశం బ్యారేజ్ ధ్వంసం చేయాలని ప్రయత్నం చేసారని చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేశారని జగన్ విమర్శించారు. తిరుమల లడ్డూ పేరుతో మరో డైవర్షన్ కు తెరతీశారని జగన్ ఆరోపించారు. దేవుడిని రాజకీయాల కోసం వాడుకోవాలనే దుర్మార్గ మనస్తత్వం చంద్రబాబుదన్నారు. బాబుపై ప్రజలు కోపంతో నిలదీస్తున్నారని, దీంతో చంద్రబాబు దుర్మార్గ ఆలోచన ఈ లడ్డూ కట్టుకథ అని జగన్ ఆరోపించారు.నెయ్యి లో కల్తీ, జంతువుల కొవ్వు వాడారని ముఖ్యమంత్రి హోదా లో ఉండి మాట్లాడారని ఆక్షేపించారు. ఓ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఈ రకంగా అబద్ధాలు ఆడడం ధర్మమా అని ప్రశ్నించారు. వెంకటేశ్వరస్వామి భక్తులు ప్రపంచ వ్యాప్తంగా ఉంటారని, నెయ్యి సరఫరా కొత్త కార్యక్రమం కాదు..నెయ్యి సప్లై చేసిన ప్రతి ట్యాంకర్ తో నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ ల్యాబ్స్ సర్టిఫై చేసిన సంస్థ నుంచి క్వాలిటీ సర్టిఫికేట్ తీసుకువస్తారని జగన్ తెలిపారు. మూడు రిపోర్ట్స్ పాస్ కావాలని, ఇవి పాస్ అయితేనే లడ్డూలో వాడుతారన్నారు. ప్రతి ఆరునెలలకు ఆన్ లైన్ లో టెండర్లు పిలుస్తారని తెలిపారు. జులై 12 న నెయ్యి శాంపిల్ రిజెక్ట్ అయింది. చంద్రబాబు సీఎం గా ఉండగా శాంపిల్ తీస్కున్నారుని, జులై 17న ఆ శాంపిల్ ఎన్ డిడి బి కి పంపించారని జగన్ గుర్తుచేశారు. జులై 23న రిపోర్ట్ అయిందిని, మరి చంద్రబాబు రెండు నెలలుగా ఏం చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు.టీటీడీలో లడ్లు తయారు అనేది గొప్ప కార్యక్రమమని, వీటి తయారీకి నెయ్యి అనేక రకాలుగా పరీక్షలు చేస్తారని జగన్ గుర్తుచేశారు. భక్తులు ఇలాంటి లడ్లు తిన్నారని వెంకటేశ్వర స్వామి భక్తులను అభాసుపాలు చేసి. మన గుడి ని మనం తగ్గించుకుంటున్నామని జగన్ విమర్శించారు. టెండర్లు పిలిస్తే ఎవరైనా రావచ్చని, మరి చంద్రబాబు సీఎంగా ఉండగా కె ఎం ఎఫ్ బ్రాండ్ ఎందుకు లేదని ప్రశ్నించారు. రెండు నెలల క్రితం ఎన్ డీ డీ బి రిపోర్ట్ ఇస్తే టీడీపీ ఆఫీసు లో రిపోర్ట్ బయటపెడతారా అని నిలదీశారు. టీటీడీ వ్యవహారానికి సంబంధించి ప్రధాని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి లేఖలు రాస్తామని తెలిపారు. చంద్రబాబు కు టీటీడీ అంశానికి సంబంధించి అక్షింతలు పడాలని లేఖ రాస్తామన్నారు. బీజేపీకి నిజమైన హిందూత్వం ఉంటే చంద్రబాబుకి అక్షింతలు వెయ్యాలన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదు



రాయల్ జర్నలిజం,బాపట్ల ,సెప్టెంబర్ 20 : జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. అందులో భాగంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో గురువారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి "బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే" వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.హాజిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు, శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందన్నారు. అందువల్ల జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లాలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. గత రాత్రి నిర్వహించిన "స్పెషల్ డ్రైవ్" లో మొత్తం 81 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరిని సంబంధిత న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపై కూడా ఈ విధానాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దాబాలు, ఫ్యామిలీ రెస్టారెంట్లు, హెూటల్లు ఇతర అనుమతి లేని ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. వాటి నిర్వాహకులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది వారి పరిధిలోనే బహిరంగ ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. ఆ ప్రదేశాలలో గస్తీ/పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ ఉండాలన్నారు. విజిబుల్ పోలింగ్, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించే సమయాలలో ప్రజలతో మమేకమై ఆ పరిధిలో జరిగే అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం తెలుసుకోవాలన్నారు. తద్వారా ఆ ప్రదేశాల పై నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయవచ్చునన్నారు.జిల్లా ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు గురించిన సమాచారం తెలిసిన యెడల దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు, (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

# మహిళా న్యాయవాదిపై జడ్జి వివాదాస్పద వ్యాఖ్యలు.. సుప్రీంకోర్టు సీరియస్



ఢిల్లీ: ఓ కేసు విచారణ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటక హైకోర్టు జడ్జి పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై కర్ణాటక హైకోర్టు నుంచి సర్వోన్నత న్యాయస్థానం నివేదిక కోరింది. ఇటీవల ఓ భూ వ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తంచేసింది. కోర్టు కార్యకలాపాలను పర్యవేక్షించడంలో సోషల్ మీడియా చురుకైన పాత్ర పోషిస్తున్నప్పుడు.. న్యాయస్థానాల వ్యాఖ్యానాలు చట్టాలకను గుణంగా మర్యాదపూర్వకంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది.'కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలపై దృష్టిసారించాం. దీనిపై కర్ణాటక హైకోర్టు నుంచి నివేదిక అడిగాం" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తాము కొన్ని ప్రాథమిక మార్గదర్శకాలను నిర్దేశించవచ్చని చెప్పారు.ఓ భూవ్యవహారంలో యజమాని-అద్దెదారు మధ్య వివాదానికి సంబంధించిన కేసులో కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఇటీవల సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఈ కేసులో మహిళా న్యాయవాదికి ప్రత్యర్థి వర్గం గురించి చాలా తెలుసని అనిపిస్తోందంటూ.. ఆమెపై జడ్జి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.

**న్యాయస్థానాలపై నిందలా..: సీబీఐని తప్పుపట్టిన సుప్రీంకోర్టు**

పశ్చిమ బెంగాల్‌లోని న్యాయస్థానాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఆరోపణలు చేస్తోందని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఆ రాష్ట్రంలో ఎన్నికల తర్వాత జరిగిన హింసపై దాఖలైన కేసుల విచారణకు సంబంధించి అత్యున్నత న్యాయస్థానం ఈవిధంగా స్పందించింది.ఈ కేసుల విచారణను ఆ రాష్ట్రం వెలుపలకు బదిలీ చేయాలని సీబీఐ కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.జస్టిస్ అభయ్, జస్టిస్ అగస్టిన్‌లతో కూడిన బెంచ్ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ంది. ఈసందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజును ఉద్దేశించి బెంచ్ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బదిలీ పిటిషన్‌ను వాపస్ తీసుకోవాలని సూచించింది. "మిస్టర్ రాజు.. బెంగాల్‌లోని అన్ని కోర్టులు ఘర్షణ వాతావరణంలో ఉన్నాయని మీరు ఎటువంటి ఆధారాలు ఈ పిటిషన్ లో ప్రస్తావించారు. అక్రమంగా బెయిళ్లు ఇస్తున్నాయని గంపగుత్తగా ఆరోపణలు చేశారు. న్యాయ వ్యవస్థ మొత్తం ఘర్షణ వాతావరణంలో పని చేస్తోందనేలా పిటిషన్ ఉంది" అని జస్టిస్ అభయ్ వ్యాఖ్యానించినట్లు లైవ్‌లా వెబ్‌సైట్ పేర్కొంది.ఏఎస్‌జీ దీనిపై స్పందిస్తూ.. పిటిషన్ రాతలో కొంత లోపం ఉన్నట్లు అంగీకరించారు. దానిని సవరించేందుకు ఒప్పుకొన్నారు. తమకు న్యాయస్థానాలను తప్పుపట్టే ఉద్దేశం లేదని వివరించారు. కానీ, బెంచ్ మాత్రం ఆ పిటిషన్‌ను ఉపసంహరిం చుకో వాలని సూచించింది.ఈ పిటిషన్‌ను గతేడాది జూన్‌లో సుప్రీంకోర్టులో సీబీఐ దాఖలు చేసింది. అల్లర్ల కేసులోని సాక్షుల భద్రత, బెదిరింపులు వంటి అంశాలను ప్రస్తావించింది.

# ఎన్డీయే పాలనలో 100 అభివృద్ధి సంక్షేమాలు



రాయల్ జర్నలిజం,బాపట్ల ,సెప్టెంబర్ 20 : బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం గోకరాజు వారి పాలెం లో అధికారులతో కలిసి శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం ప్రజా వేదిక లో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను అంటించి కరపత్రాలను పంపిణీ చేసి ఈ వందరోజుల ప్రభుత్వం చేసిన మంచి పనుల ను వివరించారు.ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూహా2024 జూన్ 12న నారా చంద్రబాబునాయుడుహా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి 100 రోజులైంది. రాష్ట్ర ఖజానా ను జగన్ రెడ్డి దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారు. మొదటి వంద రోజుల్లో జగన్ ప్రభుత్వం రూ. 250 పెన్షన్ పెంచడం తప్ప మరే ఇతర హామీని అమలు చేయలేదు. మళ్లీ జగనే వచ్చి ఉంటే కరెంట్ ఛార్జీల బాదుడు, కరెంటు కోతలు పెరిగి ఉండేవి. ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేది కాదు. పింఛన్ రూ. 3 వేలకే పరిమితమై ఉండేది. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రవీందర్, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, అధికారులు,గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం జోరుగా అమ్మవారి ఆలయాలలో పూజలు



రామసముద్రం సెప్టెంబర్ 20 రాయల్ జర్నలిజం: మండల కేంద్రం లోని రామసముద్రం మండల కేంద్రంలోని దుర్గమ్మ, కాళికాదేవి, తిరుమల రెడ్డిపల్లె గ్రామం వెలిసిన మారేమ్మ ఆలయంలో గుంతల పేటలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి,గంగమ్మ అమ్మవారికి ఆలయాలలో శుక్రవారం రోజున అమ్మవారికి వేపాకు పొంగల్ నైవేద్యం సమర్పించి పలురకాల పుష్పలు నిమ్మకాయలు హారం, వేపాకులతో ఆలయ ప్రాంగణంలో మా మిడి తోరణాలు కట్టి అలంకరణ చేసి ఘనంగా పూజలు నిర్వహించిన ఆలయ పూజారి కృపాకర అమ్మవారిని దర్శించు కున్న భక్తులకు మహా మంగళహారతి ఇచ్చిభక్తులకు దర్శనభాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రాత్రి ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# ముంబయి నటి ఫిర్యాదు.. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జత్వానీ ఇటీవల ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇందులో ఐపీఎస్ అధికారులు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్ని కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌ను ఏ1గా చేర్చారు. అతనితో పాటు మరికొందరు అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. తప్పుడు ఆధారాలను సృష్టించడం, నేరానికి పాల్పడినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం, పత్రాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు రికార్డులను తయారు చేయడం, తదితర ఆరోపణలపై ఐపీసీలోని 192, 211, 218, 220, 354 (డి), 467, 420, 469, 471 రెడ్ విత్ 120 (బి), ఐటీ చట్టంలోని 66ఏ సెక్షన్ల కింద కేసు పెట్టిన విషయం తెలిసిందే.

# లడ్డూ నాణ్యతపై ప్రమాణం చేసేందుకు వైవీ సుబ్బారెడ్డి సిద్ధమా?: లోకేశ్

(మొదటి పేజీ తరువాయి)

దేవుడి దగ్గరకూడా రాజకీయాలు చేశారు. ప్రజాప్రభుత్వం తితిదేను ప్రక్షాళన చేస్తుంది. తిరుమల పవిత్రతను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటాం. కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను. క్యాన్సర్ గడ్డలా మారిన పాపాల పెద్దిరెడ్డిని వదిలిపెట్టం.దేశ చరిత్రలో ఏ ప్రభుత్వానికి ఇవ్వని మెజార్టీని మాకు ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటాం...సమస్యలు తీరుస్తాం. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం. వైకాపా నేతలు చేసిన తప్పులను ప్రక్షాళన చేస్తున్నాం. పూతలపట్టు, బంగారుపాళ్యం గ్రామాలు నా గుండెల్లో ఉంటాయి. గతంలో ఓ డీఎస్పీ నాపై దాడి చేస్తే ప్రజలు మాకు అండగా ఉన్నారు. " అని లోకేశ్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ 50 వేల 116/- రూపాయల చెక్కు అందజేత



రాయల్ జర్నలిజం,బాపట్ల ,సెప్టెంబర్ 20 :బాపట్ల వి.జి.ఆర్.ఎం.కాలేజీ ప్రిన్సిపాల్ ప్రసాద్, డైరెక్టర్స్ విజయ్ కుమార్, గిరిధర్ లు శుక్రవారం వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ 50 వేల 116/- రూపాయలుచెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి ఆయనహాహానివాసంలోహా అందజేశారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూహాముంచెత్తిన వరదల తో సర్వం కోల్పోయిన బాధిత ప్రజల ను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకు వచ్చి, అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. కష్టాల నుంచి వరద బాధితులను గట్టెక్కించే వరకు మన ప్రభుత్వం విశ్రమించబోదు. తోచిన సహాయం తో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవా దాలు. వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా. వీరితో పాటు సాయానికి ముందు కొచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నా నని శాసనసభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోజనసేన సమన్వయకర్త నా మన శివ నారాయణ, కాలేజీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే తాటతీస్తా : ఎస్సైవెంకటసుబ్బయ్య



రామసముద్రం సెప్టెంబర్ 20 రాయల్ జర్నలిజం.మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై వెంకటసుబ్బయ్య ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు చట్టాలను అనుసరించి వాహనాలను నడపాలని శుక్రవారం నిర్వహించిన కర్ణాటక భార్డర్ లోని కొత్తపల్లె గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీలో అన్నారు. ప్రతివాహన దారుడు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. వాహనాలు సంబంధించిన పత్రాలను సరిచూసుకుంటూ ఉండాలని మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లి దండ్రులు పై చర్యలు ఉంటాయన్నారు షాపుల యజమానులు కూడ షాపుల వద్ద రోడ్డుపైవాహనాలు నిలపకుండా సహకరించాలన్నారు.మద్యం సేవించి వాహనం పట్టుబడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.ఈతనిఖీ పాల్గొన్నా ఎస్సై వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసనలకు ముగింపు పలికిన కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ వైద్యులు

కోల్‌కతా: ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన కోల్‌కతా వైద్య విద్యార్థులు తాజాగా తమ ఆందోళనను విరమించారు. శనివారం నుంచి విధుల్లో చేరతామని ప్రకటించారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ పలు డిమాండ్లతో 42 రోజులుగా వీరు నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నివాసంలో జూనియర్ వైద్యులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లకు మమత అంగీకరించారు. కోల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను బదిలీ చేశారు. నూతన కమిషనర్‌గా మనోజ్ కుమార్ వర్మను నియమించారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, హెడ్ సర్వీస్ డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి పోస్టుల నుంచి తొలగించనున్నట్లు సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. అనంతరం రెండో విడతగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ పంత్ తో సమావేశమయ్యారు వైద్యులు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లలో ప్రభుత్వం చాలా వాటిని నెరవేర్చడంతో వైద్య విద్యార్థులు తమ ఆందోళనను ముగిస్తున్నట్లు గురువారం వెల్లడించారు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు స్వస్థ భవన్ నుంచి సీబీఐ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించాలని యోచిస్తున్నారు. ఆర్జీ కర్ అత్యాచారం, హత్య కేసుకు న్యాయం చేయాలని వైద్యులు కోరుతున్నారు. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు, జవాబుదారీతనం డిమాండ్ చేయడం లక్ష్యంగా ఈ మార్చ్ జరగనుంది. మార్చ్ తరువాత, స్వస్థ భవన్ వద్ద ప్రస్తుత ధర్నా మధ్యాహ్నానికి ముగియనుంది. ఇది వారి నిరసన ప్రయత్నాలలో కొత్త దశను సూచిస్తుంది.

**మాజీ ప్రిన్సిపల్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనలో ఆర్జీ కర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దయింది. బంగాల్ మెడికల్ కౌన్సిల్ ఆయన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. బెంగాల్ మెడికల్ యాక్ట్–1914లోని పలు నిబంధనల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పశ్చిమబెంగాల్ మెడికల్ కౌన్సిల్ అధికారులు తెలిపారు. కాగా, సందీప్ ఘోష్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ విభాగాన్ని ఇటీవల కోరింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 7న మెడికల్ కౌన్సిల్ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించగా.. మాజీ ప్రిన్సిపల్ నుంచి స్పందన రాకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సందీప్ ఘోష్ మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయడంపై జూనియర్ వైద్యులు స్పందించారు. ఇది మరణించిన తమ సోదరి సాధించిన విజయంగా అభివర్ణించారు. ఘోష్ అరెస్టైన మరుసటి రోజే అతని మెడికల్ రిజిస్ట్రేషన్ రద్దు కావాల్సి ఉందన్నారు. ఎట్టకేలకు పశ్చిమ బెంగాల్ మెడికల్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకోవడంపై జూనియర్ డాక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

# బ్రహ్మోత్సవాల వేళ భక్తులకు టీటీడీ కీలక సూచన..



అమరావతి : శ్రీవారి బ్రహ్మోత్సవాలకు తిరుమల ముస్తాబవుతోంది. ప్రధానంగా అక్టోబర్ 8న జరిగే గరుడసేవ నాడు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు. ఇందు కోసం రవాణాతో పాటుగా ఇతర సౌకర్యాల పైన అధికారులు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రత్యేక దర్శనాలను రద్దు చేసారు. అదే సమయంలో భక్తులకు టీటీడీ కీలక సూచన చేసింది.

**ప్రత్యేక దర్శనాల రద్దు:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తుల సౌకర్యార్థం దివ్యాంగులు, వృద్ధులు, చిన్నపిల్లల తల్లిదండ్రులు సహా అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు. గరుడ సేవను పురస్కరించుకొని అక్టోబర్ 7వ తేదీ రాత్రి 9 గంటల నుంచి అక్టోబర్ 9న ఉదయం 6 గంటల వరకు రెండు ఘాట్‌రోడ్లలో ద్విచక్రవాహనాల రాకపోకలు నిషేధించినట్లు తెలిపారు.

**ఆర్టీసీ వినియోగించండి:** శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలో తగినంత పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులను నివారించడానికి, ముఖ్యంగా అక్టోబర్ 8న గరుడసేవ రోజున భారీగా వచ్చే భక్తుల రద్దీని దృష్ట్యా ఆర్టీసీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

**ప్రత్యేక ఏర్పాట్లు :** గరుడ సేవ రోజున భక్తులను తిరుమలకు తరలించడానికి ఏపిఎస్ఆర్టీసీ తగిన సంఖ్యలో బస్సులను నడపాలని కోరారు. అలిపిరి లింక్ బస్టాండ్, మున్సిపల్ గ్రౌండ్స్, వినాయక నగర్ క్వార్టర్స్‌లో ద్విచక్ర వాహనాలు, భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ప్రైవేట్ జీపులు, కార్లు సహా అన్ని నాలుగు చక్రాల వాహనాలు, ఎస్వీ జూ పక్కనే ఉన్న దేవలోక్‌లో ప్రైవేట్ బస్సుల కొరకు పార్కింగ్ ఏర్పాటు చేయనున్నారు. నాలుగు మాడ వీధులలో ఎప్పటికప్పుడు భక్తుల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణ, యాత్రికుల కొరకు మరిన్ని మే ఐ హెల్ప్ యూ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

# పార్టీకి సీనియర్ల షాక్, జగన్ అలర్ట్ - తాజా నిర్ణయం..




అమరావతి : వైసీపీకి సీనియర్లు షాక్ ఇస్తున్నారు. ఒకరి తరువాత మరొకరు పార్టీ వీడుతున్నారు. దీంతో..పార్టీ అధినేత జగన్ అలర్ట్ అయ్యారు. ముఖ్య నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. నష్ట నివారణ చర్యలు ప్రారంభించారు. అటు కూటమి ప్రభుత్వం నుంచి రాజకీయంగా వస్తున్న ఆరోపణల పైనా చర్చలు చేస్తున్నారు. పార్టీ నేతలకు కీలక సూచనలు చేసారు.

**వరుస రాజీనామాలు:** వైసీపీని ముఖ్య నేతలు వీడటంతో పార్టీలో అనిశ్చితి కొనసాగుతోంది. జగన్ కు సన్నిహిత నేతలుగా పేరున్న వారు పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. లిస్టులో మరి కొంత మంది ఉన్నారని ప్రచారం సాగుతోంది. దీంతో, జగన్ పార్టీ ముఖ్యులతో సమావేశాలు నిర్వహించారు. అటు పార్టీని తిరిగి యాక్టివ్ చేసే క్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులను నియమించారు. తాజాగా ఉత్తరాంధ్ర జిల్లాలకు కొత్త అధ్యక్షులను జగన్ ఖరారు చేసారు. బాలినేని పార్టీ వీడటంతో ఈ రోజు ప్రకాశం జిల్లా నేతలతో జగన్ సమావేశం కానున్నారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లిని ఖరారు చేసే అవకాశం ఉంది.

**కొత్త అధ్యక్షులు:** ఉత్తరాంధ్ర జిల్లాల నేతలతో సమావేశం తరువాత శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ధర్మాన కృష్ణదాస్ పేరు ఖరారు చేసారు. విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులుగా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)ను ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులుగా శత్రుచర్ల పరీక్షిత్ రాజు పేరును జగన్ ఖరారు చేసారు. శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులుగా తమ్మినేని సీతారాం నియమితులయ్యారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు, టీటీడీ మాజీ ఛైర్మన్ జగన్ తో సమావేశమయ్యారు.

**తిరుమల నెయ్యి వివాదం:** తిరుమల లడ్డూ ప్రసాదం పై చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన చర్చించారు. నాలుగేళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న తాను, భక్తుల మనోభావాలు కాపాడుకుంటూ వచ్చానని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. వెంకటేశ్వర స్వామిపై అత్యంత నమ్మకం ఉన్న హిందువుగా.. తన హయాంలో టీటీడీలో ఎలాంటి అపచారాలు, అక్రమాలు, నీచమైన కార్యక్రమాలు జరగలేదని, ఆ స్వామి వారి పాదాల చెంత కుటుంబ సభ్యులతో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని సుబ్బారెడ్డి ప్రకటించారు. ఇప్పుడు టీడీపీ ఒక లాబ్ రిపోర్టు ఆధారంగా నెయ్యిలో అపవిత్రమైనవి గుర్తించినట్లుగా ఆరోపిస్తోంది.

# ఏపీలో వారికి 50 ఏళ్లకే పెన్షన్లు - ప్రభుత్వం కీలక నిర్ణయం..



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ ను రూ 4 వేలకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ అమలు దిశగా ముఖ్యమంత్రి మరో అడుగు వేసారు. అదే సమయంలో అనర్హుల పెన్షన్లు తొలిగించాలని నిర్ణయించారు.

**50 ఏళ్లు దాటిన వారికి :** తాము అధికారంలోకి వస్తే 50 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రూ 4 వేలు పెన్షన్ అందిస్తామని నాడు ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు దీనికి సంబంధించి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. అర్హులైన నిరుపేదలు అందరికీ సామాజిక భద్రతా పింఛనులు అందేలా చూసేందుకై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేయనున్నారు. సామాజిక భద్రతా పింఛన్లు అందకుండా ఇంకా ఎవరైనా అర్హులైన నిరుపేదలు రాష్ట్రంలో ఉంటే వారిని కూడా పింఛన్ల పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ఎన్నికల హామీ మేరకు :** ప్రస్తుతం 60 ఏళ్ల వయసు..ఆ పై వారికి సామాజిక పెన్షన్లు అందుతున్నాయి. ఎన్నికల హామీ అమల్లో భాగంగా 50 ఏళ్లకే పింఛను మంజూరు చేసే అంశంపై సమగ్రంగా చర్చించారు. రాష్ట్రంలో 50 నుండి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు దాదాపు 15 లక్షలుగా ఉన్నట్లు గుర్తించారు. అయితే వారికి పింఛను అందజేసే విధానం పైన ఒక కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఇందు కోసం అధికారులు..మంత్రులకు బాధ్యతలు కేటాయించారు. తదుపరి సమావేశంలో మార్గదర్శకాలు సిద్దం చేసి..అమలు దిశగా ముందుకు వెళ్దామని సూచించారు.

**అనర్హులకు తొలిగింపు :** ఇక, పలువురు అనర్హులు పెన్షన్లు అందుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. జిల్లాల వారీగా వీరి లెక్కలను ప్రభుత్వం సేకరించింది. అర్హత లేకపోయినా పెన్షన్లు అందుకుంటున్న వీరికి నవంబర్ నుంచి కోత వేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ స్థానంలో కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారు.

# పార్టీ మార్పు ప్రచారంపై కేతిరెడ్డి సంచలన ప్రకటన..



అమరావతి : అనంతపురం జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పార్టీ మారుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా వైసీపీ నేతలు. బయటకు వెళ్లారు. ఇంకా వెళుతున్నారు. అయితే.. తాజాగా వైసీపీ పార్టీ మార్పు ప్రచారం పై సోషియల్ మీడియా వేదికగా స్పందించారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. తాను పార్టీ మారడం లేదని తెలిపారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. 35 ఏళ్లుగా వైఎస్ ఫ్యామిలీతోనే ఉంటున్నామని ఇకపై కూడా ఆ కుటుంబంతోనే కలిసి నడుస్తామన్న కేతిరెడ్డి. రాజకీయాల్లో ఉన్నంత వరకు జగన్ వెంటే ఉంటానని ప్రకటించారు. ఎల్లవేళలా జగన్ కుటుంబానికి తోడుగా ఉంటామని తెలిపారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి. జగన్ కుటుంబ సభ్యులే బయటకు వెళ్లారని పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. నన్ను నమ్ముకున్న వారి కోసమే రాజకీయాలు చేస్తున్నానని పేర్కొన్నారు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి.

# తిరుమల లడ్డూపై వివాదం.. బాధ్యులపై కఠిన చర్యలు: డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్




అమరావతి: తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఎక్స్'లో ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇచ్చారు. ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. వైకాపా హయాంలో ఉన్న తితిదే బోర్డే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలనూ దెబ్బతీసిందన్నారు.

**సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి**

ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయ స్థాయిలో 'సనాతన ధర్మరక్షణ బోర్డు' ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తితిదే మహాప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు తెదేపా తెలిపింది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు (ఫారిన్ ఫ్యాట్స్) కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షల్లో వెల్లడైందని వివరించింది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యి కేజీ ఎంత?



అమరావతి : పెను దుమారంగా మారిన తిరుమల లడ్డూ నాణ్యత అంశంపై బోలెడన్ని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మొత్తానికి మూలం లడ్డూ నాణ్యత మీద ఉన్న అనుమానంతో..దానికి వినియోగించిన నెయ్యిని పరీక్షలకు పంపగా. అందులో స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులుగా.. పందికొవ్వు.. గొడ్డు కొవ్వు ఉందన్న అనుమానాలు సంచంనలంగా మారాయి. ఈ వ్యవహారానికి సంబంధించి గత ప్రభుత్వం తప్పు చేసిందని.. లడ్డూ ప్రసాదం తయారీకి వినియోగించే ఆవునెయ్యిని కేజీ రూ. 320కు కొన్నట్లుగా ఆనం వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి కేజీ రూ.వెయ్యికి పైనే ఉందని.. వైసీపీ ప్రభుత్వంలో నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచారన్నారు. నిజానికి తిరుమలకు ఆవునెయ్యిని కర్ణాటక ప్రభుత్వ మిల్క్ ఫెడరేషన్ కు చెందిన నందిని డెయిరీ గతంలోనెయ్యి సరఫరా చేసేది. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని మార్చేశారు. కేజీ రూ. 320చొప్పున కేజీ ఆవు నెయ్యిని సరఫరా చేస్తామని ముందుకు వచ్చిన వారికి కాంటాక్టులు కట్టబెట్టేశారని చెబుతున్నారు. లాభాల కోసమే ఈ తప్పుడు పనులు చేశారని మండిపడుతున్నారు. అంతేకాదు.. తిరుమలకు లాభాలతో సంబంధం లేకున్నా.. నెయ్యిని సరఫరా చేస్తున్నా.. తమ ఆవునెయ్యిని ఎందుకు వైసీపీ ప్రభుత్వం తీసుకోవటం లేదన్న అంశంపై కర్ణాటక అసెంబ్లీలోనూ చర్చ జరిగిన విషయాన్ని ఆనం పేర్కొన్నారు. కర్ణాక ప్రభుత్వ మిల్క్ ఫెడరేషన్ లంచాలు ఇవ్వరు కాబట్టే.. ఆ నెయ్యిని వాడకుండా నాణ్యత లేని నెయ్యిని కాంటాక్టు రూపంలో ఇచ్చేయటాన్ని ఆయన తీవ్రంగా తప్పు పట్టారు.

# పాకిస్తాన్ దగ్గర అణ్వస్త్రాలు ఉన్నాయంటూ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ :ఈ ప్రపంచానికి అతి పెద్ద ముప్పు అణ్వస్త్రాలని అమెరికా మాజీ అధ్యక్షుడు.. ప్రస్తుత రిపబ్లికన్ ప్రెసిడెన్షియల్ క్యాండిడేట్ డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అందరూ భూతాపం, పర్యావరణాల గురించి మాట్లాడుతుంటారని.. తను మాత్రం ప్రపంచ దేశాల దగ్గర ఉన్న ఈ న్యూక్లియర్ స్టాక్ ఫైల్స్ని పెను విపత్తుగా భావిస్తానని అన్నారు. ఆఖరికి పాకిస్తాన్ కూడా న్యూక్లియర్ వెపన్స్ని అందిపుచ్చుకుందంటూ దాయాది దేశంపై ట్రంప్ కాస్త చులకన భావంతో మాట్లాడారు. మిషిగన్లో ఎన్నికల క్యాంపైన్లో పాల్గొన్న ట్రంప్.. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మానవాళికి పెను విపత్తును తెచ్చి పెట్టే ఈ అణ్వస్త్రాలపై తానే స్వయంగా నిఘా ఉంచే వాడినని.. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయి.. పాకిస్తాన్ కూడా తన స్టాక్ ఫైల్స్ పెంచుకునే పరిస్థితికి వచ్చిందంటూ వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రపంచదేశాలు ముఖ్యంగా పాకిస్తాన్, చైనా సహా మన దేశంలో ఉన్న న్యూక్లియర్ స్టాక్పైల్స్ ఎన్ని వాటి లక్ష్యాలు ఏంటన్నది ఈ కథనంలో తెలుసుకుందా.. !అణ్వస్త్రాల తయారీని మాత్రం పక్కన పెట్టలేదు. 2023 సెప్టెంబర్ నాటికి పాక్ దగ్గర 170 వరకు అణు వార్ హెడ్స్ ఉన్నాయని తేలింది. ఆ సంఖ్యను 2025 నాటికి 200కి చేర్చాలని లక్ష్యంగా ఆ దేశ అణు శాస్త్రవేత్తలు పని చేస్తున్నట్లు అనేక నివేదికలు పేర్కొన్నాయి. వాస్తవానికి పాక్ ఎన్నడూ తన న్యూక్లియర్ ప్రోగ్రాం గురించి వాస్తవాలు చెప్పింది లేదు. అందుకే పాకిస్తాన్ దగ్గర ఎన్ని ఉంటాయన్న విషయంలో నిర్ధారణ లేనప్పటికీ.. అవి సిద్ధం చేస్తున్న లాంచ్ పాడ్స్ ఆధారంగా వీటిని లెక్కగట్టినట్లు అమెరికా అణు శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం ఏడాదికి యావరేజ్గా 14 నుంచి 27 వార్ హెడ్స్ని కొత్తవి ఆ దేశం డెప్లాయ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా.. వాస్తవంలో కనీసం ఏడాదికి 5 నుంచి 10 వార్హెడ్స్ సిద్ధం చేస్తుంటుందని అంచనా. పాకిస్తాన్ దగ్గర అణ్వస్త్రాలను విడుదల చేయడానికి అనువైన యుద్ధ విమానాలు 36 ఉన్నాయని.. ఉపరితలం నుంచి లక్ష్యాలను ఛేదించే బాలిస్టిక్ మిసైల్ వ్యవస్థలు ఆరు వరకు ఉన్నట్లు న్యూక్లియర్ కాలమ్ తెలిపింది. ఇంకా షార్ట్ రేంజ్ మిసైల్స్ అబ్దాలి, ఘజ్నావి, షాహీన్, నాసర్తో పాటు మీడియం రేంజ్ ఘౌరీ, షాహీన్–2 వంటి వ్యవస్థలు కూడా అందుబాటులో ఉన్నాయి. పాకిస్తాన్ తన దగ్గర ఉన్న అణ్వస్త్రాలతో భారత్లోని కీలక పట్టణాలపై దాడులు చేయగల సత్తా కలిగి ఉంది. భారత్ దగ్గర ఈ జనవరి 2024 నాటికి 172 అణ్వస్త్రాలు ఉన్నాయి. భారత్ కూడా గగన తలం నుంచి గగన తల లక్ష్యాలు ఛేదించగల మిసైల్ వ్యవస్థలతో పాటు ఉపరితలం నుంచి గగనతలంలో ఉన్న వాటిని పేల్చే క్షిపణులు, ఖండాంతర క్షిపణులును సిద్ధం చేసుకుంది. భారత్ తన అణ్వస్త్రాలను పాకిస్థాన్లోని ప్రధాన నగరాలన్నింటితో పాటు చైనాలోని అనేక నగరాలను లక్ష్యం చేసుకొని రూపొందించింది. భారత్ ఎప్పుడూ తన అణ్వస్త్రాలను శాంతి కోసమే ఉపయోగిస్తుంది. చైనా దగ్గర కూడా 500 వరకు అణ్వస్త్రాలు ఉన్నాయి. ఈ మూడు దేశాలు అమెరికా, రష్యా, యూకే, ఉత్తర కొరియా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్తో కలిసి అణ్వస్త్ర కూటమిలో భాగమై ఉన్నాయి. ఏటా వాటి దగ్గర ఉన్న అణ్వస్త్రాల లెక్కను ఎప్పటికప్పుడు స్టాక్హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్కి అందించాల్సి ఉంటుంది. 2023లో ఈ అణ్వస్త్రాల తయారీకి పాకిస్తాన్ ఒక బిలియన్ డాలర్లు ఖర్చు చేసిందని.. అంటే నిమిషానికి 1924 డాలర్లు ఈ ప్రోగ్రామ్ కోసం వెచ్చించిందని.. 2023లో ఆ మొత్తాన్ని దేశంలో ఉన్న పేదల కోసం ఖర్చు పెడితే.. గోధుమ పిండి ప్యాకెట్ల కోసం వాళ్లు పాట్లు పడే పరిస్థితి వచ్చి ఉండేదని కాదని అంతర్జాతీయ సంబంధాలపై నిపుణులు అంటున్నారు. ఇదే సమయంలో భారత్ కూడా 2.7 బిలియన్ డాలర్లు ఈ న్యూక్లియర్ ప్రోగ్రామ్ కోసం వెచ్చించినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2024 జనవరి నాటికి.. సిప్రి దగ్గర ఉన్న స్టాటిస్టిక్స్ ప్రకారం.. ప్రపంచ దేశాల దగ్గర 12 వేల 121 అణ్వాయుధాలు ఉండగా.. వాటిలో 9 వేల 585 అస్త్రాలు ఇప్పటికే మిలటరీ చేతుల్లోకి వెళ్లాయని.. అవసరమైనప్పుడు మిలటరీ వాటిని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నాయని.. సిప్రి వెల్లడించింది. వీటిలో 2 వేల 100 అణ్వస్త్రాలు ఖండాంతర క్షిపణుల రూపంలో ఉన్నాయని.. అవి ఎప్పుడైనా ప్రయోగించడానికి అణువుగా సిద్ధంగా ఉంచారని.. వీటిలో ఎక్కువ భాగం అమెరికా, రష్యావి కాగా.. చైనా కూడా వాటి తర్వాత ఉంది. అమెరికా దగ్గర మొత్తం 3 వేల 708 అణ్వస్త్రాలు ఉండగా.. వాటిలో డెప్లాయ్ చేసిన వార్ హెడ్స్ 17 వందల 70. రష్యా దగ్గర 4 వేల 380 అణ్వస్త్రాలు ఉండగా.. వాటిలో 17 వందల 10 డెప్లాయ్ చేసి ఉంచారు. యూకే దగ్గర 225 ఉండగా.. ఫ్రాన్స్ దగ్గర 290 ఉన్నాయి. ఉత్తర కొరియా దగ్గర 50 అణ్వస్త్రాలుండగా..

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# మహారాష్ట్రలో శివసేనకు పెరుగుతున్న ముస్లింల మద్దతు-కాంగ్రెస్‌తో పోటాపోటీ..!



న్యూఢిల్లీ : మహారాష్ట్రలో గతంలో కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి మహావికాస్ అఘాడీ పేరుతో కూటమి ఏర్పాటు చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన శివసేన ఉద్ధవ్ వర్గం తాజాగా లోక్ సభ ఎన్నికల్లో సాధించిన ఫలితాలు తమ మిత్రులనే ఆశ్చర్య పరిచాయి.ముఖ్యంగా రాష్ట్రంలోని పలు ముస్లిం ప్రాబల్యం ఉన్న సీట్లను శివసేన ఉద్ధవ్ వర్గం దక్కించుకుంది. దీంతో ఇప్పుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అక్కడే పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇది కూటమిలో భాగమైన కాంగ్రెస్ ను చికాకు పెడుతోంది.మహారాష్ట్రలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. వీటిలో సత్తా చాటుకునేందుకు మహావికాస్ అఘాడీ కూటమి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా కూటమిలో భాగంగా ఉన్న కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన ఉద్ధవ్ వర్గం సీట్ల పంపకాలపై చర్చలు జరుపుతున్నాయి. వీటిలో ముంబై పరిధిలోకి వచ్చే ఆరు మైనార్టీల ప్రాబల్యం ఉన్న సీట్లను ఇప్పుడు ఉద్ధవ్ సేన అడుగుతోంది. దీంతో ఆయా సీట్లలో ఇన్నాళ్లూ పాతుకుపోయిన కాంగ్రెస్ పార్టీ వాటిని వదులుకునేందుకు సిద్ధపడడం లేదు. దీంతో చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇదంతా ఓ ఎత్తయితే అసలు ముస్లిం ప్రాబల్యం ఉన్న సీట్లను శివసేన ఉద్ధవ్ వర్గం ఇంతలా పట్టుబట్టి అడుగుతుండటం రాష్ట్రంలో రాజకీయ పరిశీలకుల్ని సైతం ఆశ్చర్య పరుస్తోంది. ఎందుకంటే బాల్ థాక్రే హయాం నుంచీ పూర్తిగా హిందూ అజెండాతో పనిచేసిన శివసేన అంటేనే ముస్లింలకు పడదు. అలాంటిది కాంగ్రెస్, ఎన్సీపీలతో జతకట్టి హిందూ అజెండాను పక్కనబెట్టిందన్న ఆరోపణలతో శివసేన చీలిపోయింది కూడా. అందులో నుంచి వచ్చిన షిండే వర్గం ఉద్ధవ్ థాక్రేను పదవీచ్యుతుడిని చేసి బీజేపీతో కలిసి అధికారం చేజిక్కించుకుంది.దీంతో చేసేది లేక కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి రాజకీయాలు చేస్తున్న ఉద్ధవ్ వర్గానికి ఇప్పుడు వారి ఓటు బ్యాంక్ అయిన ముస్లింలు చేరువవుతున్నారు. ఇదే విషయాన్ని తాజా లోక్ సభ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. దీంతో ఇప్పుడు శివసేన ఉద్ధవ్ వర్గం ముంబై పరిధిలోని ఆరు ముస్లిం ప్రభావిత నియోజకవర్గాలు బైకుల్లా, కుర్లా, ఘట్కోపర్, వెర్సోవా, జోగేశ్వరీ ఈస్ట్, మాహింలో పోటీ చేస్తామంటోంది. కానీ కాంగ్రెస్ వీటిని ఇచ్చేందుకు ఇష్టపడటం లేదు.


# మహిళలకు చంద్రబాబు శుభవార్త... సున్నా వడ్డీతో రుణాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టినా నారా చంద్రబాబునాయుడు ఈసారి తన పాలనతో అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యత కల్పిస్తున్నారు.గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కూడా చంద్రబాబు డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేసి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను రూపొందించేవారు. తాజాగా అమరావతి సచివాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) నిర్వహిస్తున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేకుండా రూ.10 లక్షలు అందజేయడంపై ప్రధానంగా చర్చించారు.ఏడాదికి రూ.5వేల కోట్లు అవుతుందని మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. గత ప్రభుత్వం డ్వాక్రా సంఘాలను నిర్వీర్యం చేసిందని సెర్ప్, ఎంఎస్ఎంఈ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ డ్వాక్రా సంఘాలను సృష్టించి రుణాలు పొందారన్నారు. ఎన్నికలకు ముందు సమయంలో పిఠాపురంలో ఈ తరహాలో రూ. 7కోట్ల అవినీతి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటివి మరెక్కడైనా జరిగాయా? అనే విషయంపై జిల్లాలవారీగా విచారణ చేయిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కొత్తగా ఏర్పాటవుతున్న డ్వాక్రా సంఘాలకు డిజిటల్ ఐడీని రూపొందించాలనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు మంత్రి కొండపల్లి



శ్రీనివాస్ చెప్పారు.అమరావతిలో కల్చరల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు 10 ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు చంద్రబాబునాయుడు అంగీకారం తెలిపారు. గ్రామాల్లో చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చేవారికి ఎకరం స్థలాన్ని లీజుకు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో డ్వాక్రా ఉత్పత్తులను విక్రయించబోతున్నారు. ఎన్ఎల్ఆర్ఎం పథకం కింద రూ.41 కోట్లను విడుదల చేస్తే కేంద్రం తన వాటాగా రూ.512 కోట్లను విడుదల చేయనుంది. దీనికి సంబంధించిన 41 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# అమరావతి హ్యాపీ నెస్ట్‌లో అదృష్టవంతులు వారే...!



అమరావతి :ఏపీలో కూటమి ప్రభుత్వం రాకతో అమరావతి రాజధానిలో పనులు ఊపందుకోబోతున్నాయి. అదే సమయంలో రాజధానిలో మధ్య తరగతి ప్రజల కోసం గతంలో నిర్మించ తలపెట్టిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ ను కూడా ప్రభుత్వం తిరిగి చేపట్టబోతోంది.ఇందుకోసం ఇప్పటికే సవరించిన అంచనాలు తీసుకున్న ప్రభుత్వం సీఆర్డీఏ సాయంతో దీన్ని పట్టాలెక్కించబోతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ ప్రాజెక్టులో ఫ్లాట్లు తీసుకున్న వారికి గుడ్ న్యూస్ చెప్పింది.అమరావతి హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేపట్టింది. అప్పట్లో అందులో 1200 ఫ్లాట్లను జీ18 విధానంలో 12 టవర్లుగా నిర్మించేందుకు ప్రణాళికలు చేపట్టింది. అయితే ఆ తర్వాత అధికారం వైసీపీకి మారడంతో ఈ ప్రాజెక్టు అటకెక్కింది. ఇప్పుడు మరోసారి అధికారం టీడీపీ చేతుల్లోకి రావడంతో తమ మానసపుత్రిక అయిన ఈ హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించబోతోంది. అయితే మధ్యలో వైసీపీ అధికారంలో ఉండగా ఇక్కడ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి.గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ ప్రకటించగానే జనం హాట్ కేకుల్లా ఇందులో ఫ్లాట్లు బుక్ చేసుకున్నారు. అప్పట్లో ఇందులో ఫ్లాట్లను గజం రూ.4049కే ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అప్పట్లో 190 మినహా అన్ని ఫ్లాట్లూ బుక్ అయ్యాయి. కానీ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టును వదిలేయటంతో అందులో అప్పటికే ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారంతా ఇరుక్కుపోయారు. వీరిలో 177 మంది వరకూ తమకు డబ్బులు వెనక్కి ఇచ్చేయాలని సీఆర్డీఏపై ఒత్తిడి తేవడంతో అప్పట్లో వీరు చెల్లించిన రూ.13 కోట్ల అడ్వాన్స్ ను తిరిగి ఇచ్చేశారు.వీటితో పాటు బుక్ కాని మరో 190 ఫ్లాట్లు ఉన్నాయి. వీటికి త్వరలో వేలం నిర్వహిస్తారు.అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం అప్పట్లో రూ.770 కోట్లు కాగా.. ఇప్పుడు రూ.930 కోట్లకు పెరిగింది. దీంతో ఫ్లాట్ల రేట్లు కూడా పెంచాల్సి ఉంది. కానీ అప్పట్లో ఫ్లాట్లు బుక్ చేసుకుని ఆ తర్వాత క్యాన్సిల్ చేసుకోకుండా ఉన్న మిగతా ఫ్లాట్ ఓనర్లకు మాత్రం గతంలో ఉన్న రేటు చదరపు గజం రూ.4049కే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే నిర్మాణ వ్యయం పెరిగినా పాత రేటుకే వీరికి ఫ్లాట్లు ఇస్తారన్న మాట. దీంతో వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భరించబోతోంది.

# లడ్డూ వివాదంపై సీబీఐ విచారణ వేయండి - హైకోర్టులో వైసీపీ..

అమరావతి : తిరుమల లడ్డూ వివాదం కొనసాగుతోంది. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల ఫ్యాట్ కలిపారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. దీని పైన టీటీడీ మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.ఈ అంశం తేల్చేందుకు సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటీషన్ దాఖలు చేసారు.

### హైకోర్టులో లంచ్ మోషన్

తిరుమల లడ్డూ ప్రసాదం పైన తాజాగా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. లడ్డూ ప్రసాదంలో జంతువుల ఫ్యాట్ కలిపారంటూ ఆరోపించారు. తాజాగా లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యిలో వాడిన పదారాల పైన ల్యాబ్ రిపోర్టును టీడీపీ నేత ఆనం బయట పెట్టారు. అందులో విస్తు పోయే అంశాలను వెల్లడించారు. దీంతో, భక్తుల్లో ఆగ్రహం మొదలైంది. ఇక..చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన టీటీడీ ఛైర్మన్లుగా పని చేసిన సుబ్బారెడ్డి, భూమన కరుణాకరరెడ్డి స్పందించారు.

### విచారణ చేయించాలి

చంద్రబాబు చేసిన వ్యాఖ్యల పైన ఆగ్రహం వ్యక్తం చేసిన సుబ్బారెడ్డి తాను ఎలాంటి పొరపాటు జరగలేదని దేవ దేవుడి సాక్షిగా తన కుటుంబ సభ్యులతో సహా కలిసి ప్రమాణం చేయటానికి సిద్దమని ప్రకటించారు. చంద్రబాబు అందుకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. భూమన సైతం రియాక్ట్ అయ్యారు. రాజకీయాల కోసం తిరుమలను వాడుకుంటున్నారని విమర్శించారు. ఎవరైనా శ్రీవారి ప్రసాదం విషయంలో అపచారం చేసి




ఉంటే సర్వనాశనం అవుతారని వ్యాఖ్యానించారు. తాజాగా బయటకు వచ్చిన ల్యాబ్ రిపోర్టు పైన భూమన స్పందించారు.

### నిజం నిగ్గు తేల్చాలి

ఇక తాజాగా వైవీ సుబ్బారెడ్డి హైకోర్టులో లంచ్ మోషన్ పిటీషన్ దాఖలు చేసారు. సుబ్బారెడ్డి తరఫున న్యాయవాది సుధాకర్ రెడ్డి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎదుట ఈ అంశాన్ని ప్రస్తావించారు. శ్రీవారి ప్రసాదంలో జంతువుల ఫ్యాట్ కలిపారని సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై సిట్టింగ్ జడ్జితో లేదా హైకోర్టు కమిటీ తో విచారణ చేయాలని కోరారు. సీబీఐతో విచారణ చేయించాలని..నిజం నిగ్గు తేల్చాలని పిటీషన్ లో కోరారు. పిటిషన్ పై వచ్చే బుధవారం విచారణ చేస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక, ఈ మధ్నహ్నం మాజీ సీఎం జగన్ ఈ వ్యవహారం పైన స్పందించనున్నారు.

# కెనరా బ్యాంకులో 3 వేల కొలువులు.. ఇంటర్ మార్కులతో ఎంపిక




న్యూఢిల్లీ : బెంగళూరులోని కెనరా బ్యాంక్‌లోని హ్యూమన్ రిసోర్సెస్ విభాగం.. దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకు బ్రాంచుల్లో అప్రెంటిస్‌షిప్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 21 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ 4వ తేదీతో ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ముగుస్తుంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,000 అప్రెంటిస్‌షిప్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఎస్సీ కేటగిరీలో 479 ఖాళీలు, ఎస్టీ కేటగిరీలో 184 ఖాళీలు, ఓబీసీ కేటగిరీలో 740 ఖాళీలు, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో 295 ఖాళీలు, యూఆర్ కేటగిరీలో 1302 ఖాళీలు ఉన్నాయి. మొత్తం ఖాళీల్లో ఆంధ్రప్రదేశ్‌లో 200, తెలంగాణలో 120, కర్ణాటకలో 600, తమిళనాడులో 350 వరకు ఉన్నాయి.ఆసక్తి కలిగిన వారు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా విభాగంలో గ్రాడ్యుయేట్ డిగ్రీలో అర్హత కలిగి ఉండాలి. సెప్టెంబర్ 1, 2024 నాటికి అభ్యర్థుల వయసు 20 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, బీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు సడలింపు ఉంటుంది. ఏడాది పాటు శిక్షణ ఉంటుంది. ట్రైనింగ్ సమయంలో ప్రతి నెలా స్టైపెండ్ కింద నెలకు రూ.15,000 చొప్పున చెల్లిస్తారు. 12వ తరగతి (హెచ్ఎస్సీ/ 10ం2)/ డిప్లొమా మార్కులు, రిజర్వేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. దరఖాస్తు రుసుము కింద ప్రతి ఒక్కరూ రూ.500 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

### అక్టోబరు 3 నుంచి తెలంగాణ ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) ఆధ్వర్యంలో పది, ఇంటర్ పరీక్షలు అక్టోబరు 3వ తేదీ నుంచి 9 వరకు జరుగనున్నాయి. ఈ మేరకు టాస్ డైరెక్టర్ పీవీ శ్రీహరి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబరు 16 నుంచి 23 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు పూర్తిస్థాయి పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు.

# ఏపీలో ముందస్తు ఎన్నికలు..జోష్‌లో జగన్ ?

అమరావతి : ప్రస్తుతం దేశవ్యాప్తంగా.. మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని ఓ చర్చ జరుగుతోంది. మొన్న 2024 లోని ఎన్నికలు జరిగి మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చింది.అయితే ఎన్నికలు జరిగి తొమ్మిది నెలలు పూర్తికాగానే... జమిలి ఎన్నికల పేరుతో ఇప్పుడు తెరపైకి వచ్చింది మోడీ ప్రభుత్వం. ఈ మేరకు కేంద్ర కేబినెట్లో దీనికి సంబంధించిన బిల్లును ఆమోదించింది కూడా.. మోడీ సర్కార్.ఈ బిల్లును పరిశీలించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కేంద్ర ప్రభుత్వం పంపించడం జరిగింది. ఇక ఈ బిల్లుకు రాష్ట్రపతి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. అనంతరం పార్లమెంట్లో పెట్టనున్నారు. చాలా సవరణలు చేస్తే గాని ఈ బిల్లు... తుది రూపం దాల్చుకోలేదు. వీగిపోయే ఛాన్సులు కూడా ఉంటాయి. ఈ సినిమా మొత్తం పార్లమెంట్ లోనే ఉంటుంది. అయితే.. అదృష్టం బాగుండి... జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించ గలిగితే.. ఏక్షణమైన దేశవ్యాప్తంగా మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి. 2026 లోపు... దేశవ్యాప్తంగా మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే దేశవ్యాప్తంగా మధ్యంతర ఎన్నికలు జరిగితే వైసీపీకి లాభం చేకూరుతుందని జగన్మోహన్ రెడ్డి ఓ లెక్క వేసుకుంటున్నారట. జమిలి ఎన్నికలు జరిగితే...కూటమి నుంచి బిజెపి బయటకు వెళ్తుందని సమాచారం.మధ్యంతర ఎన్నికల్లో ఒంటరిగానే బిజెపి పోటీ చేయబోతున్నట్లు సమాచారం.అదే జరిగితే తెలుగుదేశం కూటమి చాలా వీక్ అవుతుందని జగన్మోహన్ రెడ్డి అంచనా వేస్తున్నారు. అలాగే మధ్యంతర ఎన్నికలు త్వరగానే వస్తున్న నేపథ్యంలో... చంద్రబాబు నాయుడు ఎన్నికల కంటే ముందు అమలు చేయాల్సిన పథకాలను ఏవి కూడా అమలు చేయలేడు. సరైన సమయం.. చంద్రబాబు దొరకదు.అంటే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా అధికారంలోకి వస్తారని అనుకుంటున్నారట వైసీపీ నేతలు. ఇదే అంచనాకు జగన్మోహన్ రెడ్డి కూడా రావడం జరిగిందని సమాచారం అందుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఫెడ్ రేట్ల ప్రభావం మన మార్కెట్లపై ఎంత?

అమరావతి : దేశీయ స్టాక్‌మార్కెట్లలో గురువారం విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) రూ. 2,547 కోట్ల విలువైన అమ్మకాలు జరపగా, దేశీయ సంస్థాగత మదుపర్లు మాత్రం రూ.2,012 కోట్ల కొనుగోళ్లు జరిపినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీల సమాచారం ఆధారంగా తెలుస్తోంది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రామాణిక రేట్లలో 0.50% కోత విధించింది. ఇందువల్ల వర్ధమాన మార్కెట్లలోకి పెట్టుబడులు విరివిగా తరలి వస్తాయని అంచనాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో.. అందుకు భిన్నమైన స్థితి తొలిరోజే నెలకొనడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే ఫెడ్ రేట్ల ప్రభావం దేశీయ స్టాక్‌మార్కెట్లు, రూపాయి విలువ, బంగారం ధరలపై ఎలా ఉంటుందనే అంశంపై నిపుణులు ఏమంటున్నారంటే.

### పసిడి మెరుపులే..

అమెరికా వంటి పెద్ద ఆర్థిక వ్యవస్థలో వడ్డీ రేట్లు తగ్గినపుడు, అక్కడ ఉన్న డిపాజిట్లను పెట్టుబడులకు సురక్షితంగా భావించే పసిడి వైపు మళ్లించడం జరుగుతుంటుంది. ఇపుడు కూడా అదే జరిగి, బంగారం ధర కొత్త గరిష్ఠాలకు చేరుతుందని ఆభరణ వర్తకులు అంటున్నారు. పసిడి ధర ఔన్సు (32.10 గ్రాములకు) జీవనకాల గరిష్ఠ స్థాయి అయిన 2592.39 డాలర్లకు చేరినా, మళ్లీ కాస్త దిగి వచ్చి 2581 డాలర్ల వద్ద కదలాడుతోంది. దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.75,600 వద్ద ట్రేడ్ అవుతోంది.

### రూపాయి బలపడుతుంది

అమెరికా నుంచి పెట్టుబడులు లాభసాటిగా ఉండే భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు తరలి వస్తాయని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ పెట్టుబడుదార్లు దేశీయ స్టాక్ మార్కెట్లలో మరింతగా పెట్టుబడులు పెడతారనీ చెబుతున్నారు. ఇందువల్ల మన రూపాయి బలోపేతం అవుతుంది. ఫెడ్ రేట్ల నేపథ్యంలో 6 వారాల గరిష్ఠానికి



రూపాయి మారకపు విలువ చేరింది.

### వడ్డీ రేట్లు తగ్గొచ్చు

రూపాయి బలపడితే కీలక వడ్డీ రేట్లను తగ్గించే అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు. భారత్ సహా ఇతర వర్ధమాన దేశాలు కూడా వడ్డీరేట్లు తగ్గించేందుకు ఫెడ్ చర్యలు ఉపకరిస్తాయని క్రిసిల్ పేర్కొంది. ఆర్‌బీఐ ఈ ఏడాది డిసెంబరులోపే రేట్ల కోతకు దిగొచ్చనీ అంచనా వేస్తోంది.

### పెట్టుబడులు తథ్యమే

అంచనా కంటే ఎక్కువగానే వడ్డీరేట్లలో ఫెడ్ కోత విధించింది. అమెరికా ఆర్థిక అంచనాల్లో మార్పులు చూస్తే, మందగమనం ఛాయలను మాయం చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి. వర్ధమాన దేశాల్లోకి పెట్టుబడులు పెరిగేందుకు ఇది దోహద పడనుందనే చెబుతున్నారు.

### దేశీయ మార్కెట్లలో మార్పులుండవు

"ఇప్పటికే భారత స్టాక్‌మార్కెట్లు అంతర్జాతీయ పెట్టుబడుదార్లను ఆకర్షిస్తున్నాయి. అమెరికాలో రేట్ల కోత, వర్ధమాన మార్కెట్లకు సానుకూల చర్యగా భావించొచ్చు. దేశీయ మార్కెట్లపై ఇప్పటికే ఆ ప్రభావం పడినందున, కొత్తగా జరిగేదేమీ ఉండకపోవచ్చు."

# విమానాలలో పేజర్లు, వాకీ టాకీలు నిషేధం



అమరావతి : పేజర్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలలో పేలుడు కారణంగా లెబనాన్‌లో భయాందోళన వాతావరణం ఉంది. ఇంతలో లెబనాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ రాఫిక్ హరిరి అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరే అన్ని విమానాలలో పేజర్లు, వాకీ-టాకీలను నిషేధించింది.తదుపరి నోటీసు వచ్చేవరకు జెట్ విమానాలలో పేజర్లు, వాకీ-టాకీలను తీసుకెళ్లడం నిషేధించబడిందని ప్రయాణికులకు తెలియజేయాలని అన్ని విమానయాన సంస్థలను కోరింది. ప్రయాణికులు అలాంటి పరికరాలతో కనిపిస్తే, వాటిని జప్తు చేస్తారు.మంగళ, బుధవారాల్లో లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్ పరికరాల పేలుళు సంభవించాయి. వీటిలో చాలా మంది చనిపోయారు. మూడు వేల మందికి పైగా గాయపడ్డారు. ఈ పేలుళ్ల తర్వాత, ఇజ్రాయెల్ నుండి దాడులకు ప్రతీకారం తీర్చుకోవాలని హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా ప్రకటించారు. ఇజ్రాయెల్ వేలాది మంది పేజర్లను టార్గెట్ చేసిందని నస్రల్లా చెప్పారు. వాటిని పేల్చాడు. పౌరులు లక్ష్యంగా చేసుకున్నారు. దీని కోసం ఇజ్రాయెల్‌పై ప్రతీకార చర్య ఉంటుంది.

### ఇద్దరి మధ్య యుద్ధం పెరిగే ప్రమాదం

శత్రువులకు తగిన సమాధానం ఇస్తానని నస్రల్లా చెప్పారు. ఇంతలో హిజ్బుల్లా ఉత్తర ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు ప్రారంభించింది. ఇజ్రాయెల్, హిజ్బుల్లా నిరంతరం ఒకరినొకరు లక్ష్యంగా చేసుకున్నారు. దీంతో ఇద్దరి మధ్య పెను యుద్ధం జరిగే ప్రమాదం పెరిగింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యుద్ధం కొత్త దశ ప్రారంభాన్ని ప్రకటించారు. ఇజ్రాయెల్ సైన్యం, భద్రతా ఏజెన్సీలను ప్రశంసిస్తూ, ఫలితాలు చాలా ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈ వారం సరిహద్దులో అనేక విన్యాసాలు నిర్వహించినట్లు సైన్యం తెలిపింది. బుధవారం నాడు అత్యున్నత భద్రతా అధికారులతో సమావేశం తర్వాత, ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ఉత్తరాది నివాసితులను సురక్షితంగా వారి ఇళ్లకు చేరవేస్తామని ప్రకటించారు.

# Kannagi's Curse:The Surprising Impact of the Sengol on Modi's Realm

When the Sengol was installed in the new Parliament House with great fanfare and dollops of piety in May 2023, the prevailing narrative was that Sengol had originally been presented to N**** (name censored by competent authority) at the time of Independence representing transfer of power from the British colonial masters to Indian successors, but, being a philistine, he had cast it aside and sent it to the Allahabad Museum where it remained labelled as his Golden Walking Stick.Actually the Sengol was not a mere prop used at the time of transfer of power. It is disparaging to think of it as similar to the cane that changes hands when army officers take charge, and much less as a baton in a relay race. In ancient Tamil kingdoms, the Sengol (sceptre) was a symbol of justice - rigid, unbiased, fierce justice, that can punish an aberrant monarch as easily as it punishes a deviant commoner.The Tamil epic Silappadhikaram describes how the Sengol got deformed and doubled up when Kannagi (a legendary Tamil woman who forms the central character of the Silappadhikaram) proved that her husband Kovalan had been unjustly killed on the orders of the Pandya king, and how the warped Sengol miraculously straightened itself, marking restoration of justice, when the king collapsed in a heap of remorse and shed his mortal coil, along with his unfortunate consort.While many were sceptical about the design behind the installation of the Sengol in the new Parliament House, it does seem to have cast a completely unexpected spell, in keeping with its original role as a voice of conscience. Consider the following:The Bharatiya Janata Party (BJP) government, which could do whatever it pleased with absolute impunity considering its seeming invincibility, lost its majority in the subsequent election. The government has been forced to be more accommodative of allies and receptive to public sentiments. It has acquired eyes and ears that it seemed to lack earlier.The Lok Sabha speaker agreed to referthe Wakf (Amendment) Bill 2024 to a Joint Parliamentary Panel to be constituted in consultation with leaders of all parties. The very fact that a two-hour debate preceded this decision is momentous, because many other Bills had been passed in the past with no debate in the absence of Opposition members who were either suspended or had walked out in frustration.The draft Broadcast Bill meant to ‘regulate’ (i.e. censor, according to critics) content creators for digital news, OTT and social media has been withdrawn. This was a draft privately circulated among a handful of industry stakeholders who were discouraged from sharing it after they realised that they were given watermarked versions of the Bill with a code unique to each of them to identify the culprit who leaked. (Why can't they try this for the next NEET and UGC NET examinations?) The cognoscenti are of the view that this does not mean we have seen the back of the Bill. However, if it is re-introduced, at least it will not, hopefully, be



one that bears the thumb prints of a coterie.Following discontent expressed over the budget proposal to remove indexation benefits on long-term capital gains (LTCG), the government partly rolled back the proposal, without the need for thousands to lay siege to Delhi as was seen during the farmers' agitation.The Union Public Service Commission (UPSC) published prominent advertisements announcing recruitment of 45 persons through lateral entry in the rank of joint secretary or director / deputy secretary for a wide variety of responsibilities ranging from organic farming to emerging technologies. After criticism that the principle of reservation has been given the go-by, the government firmly stepped in andnixedthe recruitment drive.Talking about the UPSC, we had the spectacle of the chairmanresigningyears before the end of his term to devote himself, apparently, to the Anoopam Mission, a Swaminarayan sect offshoot. No wonder speculation surfaced that this was on account of the UPSC allowing itself to be hoodwinked by Pooja Khedkar's exploits of furnishing a host of bogus certificates. This appears to be just a coincidence. The UPSC's loss may in fact be the Anoopam Mission's gain. However, the sacking of the chief of National Testing Agency (NTA), as it passed through some testing times of its own in the NEET-NET row did come as a surprise because this represented a new phase of an unusual acknowledgement that things could go wrong - a startling veering off from the idea of 'Never admit a fault or wrong,' and 'Never accept blame' .Kangana Ranaut, a renowned historian, who announced to the world that India got its independence only in 2014 and that it was Netaji and not the other N**** who was the first prime minister of India, instead of being eulogised for her remarks that the farmers’ agitation was marked by rapes and dead bodies, has been reprimanded by the party, much to the chagrin of her admirers and other hard core faithfuls.Reversing a 21-year-old reform of India's civil services pension system brought in by the Atal Bihari Vajpayee government, aUnified Pension Scheme(UPS) has been announced, bearing strong resemblance to the Old Pension Scheme.The prime minister hasapologisedto Chhatrapati Shivaji and all those who were hurt by the collapse of Shivaji's statue eight months after it was inaugurated in the presence of the prime minister himself. This is a deviation from the principle, 'Never show remorse.' Even Manipur did not trigger this. In pre-Sengol days, “anti-nationals” would have been blamed for the disaster and locked up. Applying the time honoured principle of, "If something goes wrong, hang somebody," the structural consultant engaged for the erection of the statue has been arrested on a charge of attempted murder. Luckily for him, the Unlawful Activities (Prevention) Act (UAPA) was not invoked. Still, the charge of attempted murder seems difficult to comprehend because police generally used to look for concepts like intent, knowledge, motive and the presence of a possible victim within killing range either in space or in time or both but then laws are now very elastic. Remember how a hapless car driver was arrested in Delhi, for causing thetragic deathof three even more hapless civil service aspirants in the basement of Rau's IAS Study circle - for the reckless act of driving past the building at a breakneck speed of about 10 kmph (which appears to be the speed when one sees the video - unless, of course, it had been recorded in slow motion) plunging through a waterlogged road? Having had no role in the construction of the road or rains or the waterlogging or the weakness of the gate of Rau's, he has been set free but not his car - an IIT team is reportedly evaluating whether its wheels could have generated enough force and momentum to produce a Niagara in the basement.For over a decade, the word 'secular' had come to be regarded as a profanity. But now the prime minister has come out in support of a secular civil code, thereby restoring a measure of dignity to the seven-letter combination.Let us now turn to foreign policy. After having abstained on a US-sponsored United Nations Security Council resolution and a United Nations General Assembly resolution that censured Russia for its military actions in Ukraine, and after having hugged Vladimir Putin during a visit to Moscow, the prime minister has now thought it fit to visit Ukraine to give a comforting pat or two on Volodymyr Zelenskyys’s shoulder apart from the conventional hug - conveying the idea that the largest democracy in the world would like the sovereignty of all nations to be respected.The Sengol has wrought its magic on the Supreme Court too. After having shelved the matter for years, the Supreme Court finallydeclaredthe electoral bonds scheme unconstitutional.There may be some in the establishment who think that considering all these developments, the Sengol has proved inauspicious and that its rightful place will be the Allahabad Museum. But would Yogiji welcome it back to his realm, considering its deadly potency? After all, the largest losses suffered by his party in the Lok Sabha elections were in his state, thanks to the Sengol aura.On the other hand, others may think it would be a good idea for replicas of the Sengol to be kept in all legislatures and secretariats and courts. May be even Kamala Harris, considering her Tamil genes, could get one installed in the White House, assuming she gets past Donald Trump. She is from Chola land where the ideal of the Sengol is supposed to have originated.

# NSA Doval Gets Sucked Into Pannun Quicksand After US Court Summons

It is not every day that a terrorist files a case against a law keeper seeking damages for the attempt on his life. But that's precisely what happened right ahead of PM Modi's upcoming visit to the United States.`Khalistan terrorist' Gurpatwant Singh Pannun has filed for damages in a New York court against the National Security Advisor Ajit Doval.The court has sent summons to Doval, former R&AW chief Samant Goel who got two extensions for his good work abroad, 'R&AW agent' Vikram Yadav and 'Indian businessman' Nikhil Gupta who was extradited to the US from Czechoslovakia earlier this year in connection with a similar case.The case has been filed in the United States district court in the same southern district of New York, where proceedings are afoot in a criminal case against Nikhil Gupta, with 'murder for hire' charges; by an uncanny coincidence, the same cast of characters are involved in the Gupta case, allegations that have complicated relations among Washington, Ottawa and New Delhi.The development has serious implications because the interests driving both the cases are focussed, convergent, and pose a considerable nuisance value to New Delhi, especially as it brings matters almost to the doorsteps of the Prime Minister whose work with the NSA is intertwined and inextricable.Addressing the media, Pannun and his lawyers, Matthew Borden, and Richard Rogers, claimed that the New York Court had jurisdiction over the claims against Doval, Goel, Yadav, and Gupta.

# Beef fat in Laddu is a mockery of Hindu faith, know on whom Ranganathan got angry?



Writer Anand Ranganathan has targeted the then Andhra Pradesh government over the use of animal fat oil in Tirupati temple's laddus.He said that lakhs of Hindu devotees were unknowingly fed beef fat, which is an insult to the Hindu faith.Tirupati Laddu Controversy: Writer Anand Ranganathan has strongly attacked the then Jagan Mohan Reddy government of Andhra Pradesh over the use of animal fat oil in the laddus of Tirupati temple. During an interview, Ranganathan expressed anger and said - lakhs of Hindu devotees had to consume beef fat unknowingly, which is a big tampering with the faith of Hindus. Cow is considered sacred in the Hindu community and has the highest status. He also expressed concern over the lack of legal action on this issue as well as the lack of public outrage.Anand Ranganathan said- Lakhs of Hindu devotees have been cheated by feeding them laddus made of beef fat in Tirumala temple, one of the holiest Hindu temples in the country, despite this no arrest has been made so far. So far there has been no public outrage in this matter. Known for his outspoken opinion, Ranganathan further said- Imagine if the haleem served during the state-sponsored Iftar party had been cooked in pig oil, there would have been a civil war in this country by now. But still this is the country where ministers openly want to end Sanatan Dharma and call Hinduism a threat to the world.

# Karnataka HC judge calls Bengaluru locality 'Pakistan'; SC initiates suo motu case



The Supreme Court has taken suo motu cognisance of the controversial remarks made by a judge of Karnataka High Court.A five-judge bench of the Supreme Court - comprising Chief Justice of India (CJI) DY Chandrachud, Justices Sanjiv Khanna, BR Gavai, Surya Kant and Hrishikesh Roy - on September 20 asked the Karnataka High Court to submit a report in this regard, .It also sought the assistance of Attorney General (AG) R Venkataramani and Solicitor General (SG) Tushar Mehta in the matter.The suo motu case has been initiated after two video clips of Karnataka High Court judge Justice Srishanand surfaced on social media. In one video, he is seen referring to a Muslim-dominated locality in Bengaluru as "Pakistan" while in the other one he is making objectionable remarks against a woman lawyer.The videos went viral on social media, with people from all sectors demanding strict action against the judge.Senior advocate Indira Jaising took to 'X' to urge the CJI to take suo motu action against the judge and send him for gender sensitisation training."We ask the registrar general of the High Court to submit a report to this court after seeking administrative directions from the Chief Justice of Karnataka High Court. This exercise may be carried out in two weeks," the top court directed, as per Bar and Bench.The court also said it may lay down some basic guidelines.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# ధృవ విలన్.. ఎస్ జె సూర్య ఎసరు పెట్టేశాడు

ధృవ సినిమాలో స్టైలిష్ విలన్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్న నటుడు అరవింద్ స్వామి. హీరోగా 'రోజా', 'బొంబాయి' లాంటి సూపర్ హిట్ సినిమాలలో నటించిన అరవింద్ స్వామి 2006 నుంచి 2013 వరకు మూవీస్ కి దూరంగా ఉన్నారు. తరువాత 'కాదల్' సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా రీఎంట్రీ ఇచ్చారు. ఆ మూవీ తర్వాత 2015లో తమిళంలో జయం రవి హీరోగా తెరకెక్కిన 'తని ఒరువన్' సినిమాలో ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమాలో స్టైలిష్ విలన్ గా అరవింద్ స్వామి తన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నాడు. 'తని ఒరువన్' తెలుగు రీమేక్ 'ధృవ'లో కూడా విలన్ క్యారెక్టర్ ని చేశారు. ఈ మూవీ తెలుగులో కూడా సూపర్ హిట్ అయ్యింది. అక్కడి నుంచి గ్యాప్ లేకుండా అరవింద్ స్వామి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. విలన్ గా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అన్ని రకాల పాత్రలు అరవింద్ స్వామి ప్రస్తుతం పోషిస్తున్నారు.. పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న క్యారెక్టర్ అంటే వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. అయితే అరవింద్ స్వామి ఓ బ్లాక్ బస్టర్ హిట్ ని జస్ట్ లో మిస్ చేసుకున్నారంట. వెంకట్ ప్రభు దర్శకత్వంలో శింబు, ఎస్ జె సూర్య కాంబినేషన్ లో తెరకెక్కిన 'మానాడు' మూవీ తమిళంలో సెన్సేషన్ హిట్ అయ్యింది. టైం లూప్ కాన్సెప్ట్ తో వచ్చిన ఈ సినిమా ఆడియన్స్ కి డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. ఇందులో ఎస్ జె సూర్య పెర్ఫార్మెన్స్ కి విమర్శకుల ప్రశంసలు లభించాయి. అయితే నిజానికి ఈ క్యారెక్టర్ అరవింద్ స్వామి చేయాల్సిందంట. వెంకట్ ప్రభు ముందుగా 'మానాడు' కథని అరవింద్ స్వామిని నేరేట్ చేసాడంట.

# విశ్వంభర.. డౌట్స్ అక్కర్లేదు..



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. భారీ యాక్షన్ అండ్ సోషియో ఫాంటసీ జోనర్ లో రూపొందుతున్న ఆ మూవీని బింబిసార ఫేమ్ మల్లిడి వశిష్ట గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు. సీనియర్ బ్యూటీ త్రిష.. అనేక ఏళ్ల తర్వాత చిరు సరసన యాక్ట్ చేస్తోంది. త్రిషతో పాటు మరికొందరు హీరోయిన్లు కూడా సినిమాలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం ఎం కీరవాణి పవర్ ఫుల్ సంగీతాన్ని అందిస్తున్నారు. అయితే విశ్వంభరలో తన ఇమేజ్ కు తగ్గ పాత్రను చిరు పోషిస్తున్నట్లు ఇటీవల మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. చేతిలో త్రిశూలాన్ని పట్టుకుని మోకాలిపై కూర్చుని చిరు కనిపించారు. దీంతో మేకర్స్.. సినిమాపై అంచనాలు పెంచేశారు. పోస్టర్ లో వింటేజ్ చిరును చూసినట్లు అనిపించగా.. త్వరలో టీజర్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా పూర్తి అయ్యాయని టాక్ వినిపిస్తోంది. మరికొద్ది రోజుల్లో విడుదల చేయనున్నారని సమాచారం. కాగా.. విశ్వంభర మూవీని వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్.. సినిమా అనౌన్స్మెంట్ రోజే చెప్పేశారు. ఏడాది ముందే పెద్ద పండక్కి కర్చీఫ్ వేసేశారు. అందుకు తగ్గట్లే షూటింగ్ ప్లాన్ చేసుకుని పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే అత్యధిక భాగాన్ని కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. ఒక సాంగ్, కొంచెం టాకీ పార్ట్ మాత్రమే పెండింగ్ ఉందట. అదే సమయంలో విశ్వంభర సినిమా రిలీజ్ వాయిదా పడుతుందని గత కొద్ది రోజులుగా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. సీజీ వర్క్ ఎక్కువ పెండింగ్ ఉందని, డిజిటల్ రైట్స్ కొనుగోలు చేసిన నిర్వాహకులు మూవీ వాయిదా వేయమని చెప్పారని, గేమ్ ఛేంజర్ రిలీజ్ అయిన 20 రోజులకే విడుదల చేయడం ఇష్టం లేదని.. అలా పలు కారణాలతో మేకర్స్ వాయిదా వేస్తున్నారని ప్రచారం సాగింది. దీంతో సోషల్ మీడియాలో ఇప్పుడు డైరెక్టర్ వశిష్ట స్పందించారు. మూవీ పోస్ట్ పోన్ వార్తలకు ఫుల్ స్టాప్ పెడుతూ.. అనుకున్న టైమ్ కే సినిమాను రిలీజ్ చేస్తామని నెట్టింట క్లారిటీ ఇచ్చారు దర్శకుడు. '10-1-2025 విజృంభణం.. విశ్వంభర ఆగమనం!!' అంటూ మల్లిడి వశిష్ట ట్వీట్ చేశారు. జనవరి 10వ తేదీ సినిమా రిలీజ్ కానున్నట్లు సోషల్ మీడియాలో స్పష్టత ఇచ్చారు. దీంతో విశ్వంభర విడుదల వాయిదా అంటూ వస్తున్న వార్తలకు చెక్ పడినట్లయింది. ప్రస్తుతం మేకర్స్.. ఓవైపు షూటింగ్.. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్.. ఇంకోవైపు వీఎఫ్ఎక్స్ పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి విజువల్ గ్రాండియర్ గా రానున్న విశ్వంభర మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# గేమ్ చేంజర్.. షార్ట్ టెంపర్ హీరో?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సౌత్ ఇండియన్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో 'గేమ్ చేంజర్' మూవీ కంప్లీట్ చేశారు. ఈ సినిమా రిలీజ్ కోసం మెగా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. మూడేళ్ళపాటు ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ మూవీకి డిసెంబర్ లో మోక్షం రానుందని మేకర్స్ ప్రకటనతో స్పష్టం అయ్యింది. అయితే 'గేమ్ చేంజర్' సినిమాపై చాలా తక్కువ బజ్ ఉంది. సినిమా నుంచి ఇప్పటి వరకు వచ్చిన సాంగ్, పోస్టర్స్ ఆశించిన స్థాయిలో ఫ్యాన్స్ ని మెప్పించలేదు. అసలు సినిమా కంటెంట్ ఎలా ఉంటుందనేది కూడా పూర్తిగా తెలియదు. రామ్ చరణ్ ఈ చిత్రంలో తండ్రికొడుకులుగా నటించాడనే విషయం తెలిసింది. ఒక పాత్రలో రాజకీయ నాయకుడిగా మరో క్యారెక్టర్ లో ఐఏఎస్ ఆఫీసర్ గా కనిపించబోతున్నాడు. ఈ రెండు పాత్రలతో ఎలాంటి కథాంశం శంకర్ చెప్పబోతున్నాడో తెలుసుకోవాలనే క్యూరియాసిటీ పబ్లిక్ లో ఉంది. 'జెంటిల్మన్', 'ఒకే ఒక్కడు' సినిమాల తరహాలో ప్యూర్ సోషల్ ఎలిమెంట్ తో మూవీ ఉంటుందనే ప్రచారం అయితే నడుస్తోంది. కార్తీక్ సుబ్బరాజు ఈ సినిమాకి కథ అందించాడు. రామ్ చరణ్ కి పెర్ఫెక్ట్ గా సెట్ అయ్యే స్టోరీతో 'గేమ్ చేంజర్' సిద్ధం అవుతోందని గతంలో కార్తీక్ సుబ్బరాజు అన్నారు. అలాగే ఈ సినిమాలో చాలా హైలైట్స్ ఉంటాయని మ్యూజిక్ డైరెక్టర్ థమన్ రెండు, మూడు సార్లు వేర్వేరు మూవీ ఈవెంట్స్ లలో క్లారిటీ ఇచ్చాడు. సినిమాలో సాంగ్స్ హైలైట్ గా ఉంటాయని అన్నారు. కానీ మొదటి సాంగ్ పెద్దగా మెప్పించలేదు. సెకండ్ సాంగ్ ఎప్పుడు వస్తుందనేది సరైన అప్డేట్ లేదు. ఇదిలా ఉంటే ఈ మూవీలో రామ్ చరణ్ క్యారెక్టర్ గురించి ఇప్పుడో ఇంటరెస్టింగ్ టాక్ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. మూవీలో యంగ్ రామ్ చరణ్ క్యారెక్టర్ కి షార్ట్ టెంపర్ ఎక్కువ ఉంటుందంట. జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడం కోసం మరింత పవర్ఫుల్ గా మారాలని అనుకుంటాడట. ముఖ్యంగా ఒక ఎపిసోడ్ లో ఐపీఎస్ ఆఫీసర్ గా ఉంటూ ఐఏఎస్ కి సిద్ధమయ్యే వాడిగా కనిపిస్తాడని ప్రచారం నడుస్తోంది. షార్ట్ టెంపర్ ఉన్నవాడు రాజకీయాలని ఏ విధంగా ప్రక్షాళన చేసాడనేది మూవీలో ఇంటరెస్టింగ్ గా ఉంటుందని అంటున్నారు. మరి ఈ ప్రచారంలో వాస్తవం ఎంత అనేది పూర్తిగా తెలియదు. నిజంగా రామ్ చరణ్ క్యారెక్టర్ కి షార్ట్ టెంపర్ ఉంటే ఎమోషన్స్ బాగా పండుతాయని అంటున్నారు. ఏది ఏమైనా 'గేమ్ చేంజర్' తో రామ్ చరణ్ కి పాన్ ఇండియా లెవల్ లో ఒక సాలిడ్ హిట్ పడాలని ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు.

# నీల్ విధ్వంసానికి తారక్ తోడైతే..?



K.G.F, సలార్ సినిమాలతో తన మాస్ స్టామినా డైరెక్షన్ తో పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరైన ప్రశాంత్ నీల్ తన నెక్స్ట్ సినిమా ఎన్టీఆర్ తో చేస్తున్నాడని తెలిసిందే. ఈమధ్యనే పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తుందని తెలుస్తుంది. అక్టోబర్ 21 నుంచి ప్రశాంత్ నీల్, తారక్ సినిమా షూటింగ్ మొదలు కాబోతుంది. ఐతే ఈ షెడ్యూల్ లో ఎన్టీఆర్ పాల్గొనే ఛాన్స్ లేదని తెలుస్తుంది. నీల్ కేవలం మిగతా కాస్ట్ తోనే ఈ సినిమా షూటింగ్ జరుపుతారని తెలుస్తుంది. ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ ఈ కాంబో కోసం కొన్నాళ్లుగా ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఐతే లేట్ అయినా సరే అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమా వస్తుందని అంటున్నారు. ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ మాస్ స్టామినాకు తగిన కథతోనే భారీ యాక్షన్ సీక్వెన్స్ లు ఇంకా హై రేంజ్ ఎలివేషన్స్ తో సినిమా ప్లాన్ చేస్తున్నాడట. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత వార్ 2 కోసం కూడా ఎన్టీఆర్ డేట్స్ ఇచ్చి ఉన్నాడు. అందుకే నీల్ సినిమాకు తారక్ జనవరి నుంచి తన డేట్స్ ఇస్తున్నాడని తెలుస్తుంది. అంటే అక్టోబర్ లో సినిమా మొదలైతే ఎన్టీఆర్ లేని సీన్స్ ను ప్రశాంత్ నీల్ పూర్తి చేస్తే జనవరి నుంచి తారక్ తన పార్ట్ మొదలు పెడతారని తెలుస్తుంది. ఇందుకు తగినట్టుగానే షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. నీల్, తారక్ ఈ ఇద్దరు ఒక సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ మూవీ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ 31 సినిమా స్క్రిప్ట్ ఫైనల్ కాగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తైంది. నీల్ అక్టోబర్ ఎండింగ్ నుంచి రెండు నెలల్లో సినిమాకు సంబందించిన మిగతా పార్ట్ అంతా పూర్తి చేస్తే జనవరి నుంచి ఎన్ టీ ఆర్ రంగంలోకి దిగి మిగతా సినిమా కొనసాగిస్తాడు. నీల్ విధ్వంసానికి ఎన్టీఆర్ తోడైతే ఆ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో ఈ సినిమాతో తెలుస్తుంది. సినిమా అనుకున్న విధంగా షూటింగ్ జరిగితే 2026 సమ్మర్ రిలీజ్ ఉంటుందని టాక్.

# పుష్ప 2.. సుక్కు ఇచ్చే షాక్ మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే..!



సుకుమార్ అల్లు అర్జున్ కాంబోలో రాబోతున్న పుష్ప 2 మీద ఎలాంటి అంచనాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పుష్ప రాజ్ గా అల్లు అర్జున్ తన మాస్ యూఫోరియాతో మరోసారి బాక్సాఫీస్ పై విధ్వంసానికి రెడీ అవుతున్నాడు. మైత్రి మూవీ మేకర్స్ కూడా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. పుష్ప 2 సినిమా అసలైతే ఆగష్టు లోనే రిలీజ్ అవ్వాల్సి ఉన్నా అది కుదరలేదు. డిసెంబర్ 6 రిలీజ్ టార్గెట్ తో పుష్ప 2 షూటింగ్ జరుగుతుంది. ఈమధ్యనే పుష్ప 2 రిలీజ్ పై నిర్మాత క్లారిటీ ఇచ్చారు. నవంబర్ ఎండింగ్ కల్లా ఫస్ట్ కాపీ రెడీ చేసేలా ప్లాన్ చేశారని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 6న పుష్ప 2 రిలీజ్ తప్పనిసరి అన్నారు. ఐతే లేటెస్ట్ గా పుష్ప 2 షూటింగ్ ఇంకా టైం పడుతుందన్న మాట వినిపిస్తుంది. తను అనుకున్న ప్రొడక్ట్ రావాలంటే సుకుమార్ తగిన టైం ఇవ్వాలి. అందుకే పుష్ప 2 ని చాలా ఫోకస్ గా ఒక శిల్పాన్ని చెక్కినట్టుగా చేస్తున్నాడు సుకుమార్. మిగతా వాళ్లు, ఫ్యాన్స్ ఏమనుకున్నా సరే తనకు కావాల్సిన టైం తీసుకోవాలని ఫిక్స్ అయ్యాడు. సుకుమార్ మీద ఉన్న నమ్మకంతో పుష్ప 2 కి ఆయన అడిగిన డేట్స్ ఇచ్చేస్తున్నారు నిర్మాతలు. ఐతే డిసెంబర్ 6న ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేసేలా ప్లాన్లు వేస్తున్నారట. ఐతే ఒకవేళ పుష్ప 2 రిలీజ్ మళ్లీ వాయిదా పడితే ఆ డేట్ ని వదలకుండా మైత్రి మూవీ మేకర్స్ తమ బ్యానర్ లో వస్తున్న నితిన్ రాబిన్ హుడ్ ని రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారట. నితిన్ వెంకీ కుడుముల ఈ కాంబోలో ఆల్రెడీ భీష్మ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఆ హిట్ కాంబో రిపీట్ చేస్తూ రాబిన్ హుడ్ వస్తుంది. ఈ సినిమా మీద కూడా మైత్రి మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. పుష్ప 2 రిలీజ్ కష్టమే అని డిసైడ్ అయితే చిన్నగా ఈ సినిమాను డిసెంబర్ 6కి తెచ్చేలా రంగం సిద్ధం చేస్తున్నారట. అసలైతే ఫస్ట్ క్రిస్ మస్ రేసులో రాబిన్ హుడ్ ని రిలీజ్ చేయాలని అనుకున్నారు. ఐతే ఆ టైం లో రాం చరణ్ గేం చేంజర్ వస్తుండటం వల్ల పోటీకి రాలేని పరిస్థితి అని తెలుస్తుంది.

# అప్పుడు జెండాలు అమ్మి.. ఇప్పుడు జెండా ఎగిరేలా



అది పంజాబ్‌లోని అట్టారీ- వాఘా సరిహద్దు. అక్కడికి వచ్చిన సందర్శకులకు భారత జాతీయ పతాకాలు విక్రయిస్తున్న ఆ పిల్లాడి చేతుల్లోని జెండా రెపరెపలాడింది. కాలగమనంలో రెండు దశాబ్దాలు కరిగిపోయాయి. తాజాగా ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ టోర్నీ ఫైనల్లో ఆ ఆటగాడి గోల్‌తో భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అప్పుడు పతాకాన్ని చేతిలో పట్టుకుంది.. ఇప్పుడు ఆకాశంలో ఎగిరేలా చేసింది.. ఒక్కడే. అతడే.. జుగ్‌రాజ్ సింగ్. పంజాబ్‌కు చెందిన ఈ ఛాంపియన్.. ఒకప్పటి కూలీ తనయుడు. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ హాకీ ఫైనల్లో చైనాపై గోల్ చేసి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన జుగ్‌రాజ్ నేపథ్యం స్ఫూర్తిదాయకం. జాతీయ జట్టులో ప్రధాన ఆటగాడిగా ఎదిగే దిశగా అతను సవాళ్ల ప్రయాణం సాగించాడు. 27 ఏళ్ల జుగ్‌రాజ్ చిన్నప్పటి నుంచే కష్టాలతో సావాసం చేశాడు. కానీ ఎప్పుడూ ఆగిపోలేదు. జుగ్‌రాజ్ తాతయ్య దారా సింగ్ కూలీగా పని చేశాడు. తండ్రి సుఖ్‌జీత్ కూడా ఒకప్పుడు కూలీనే. జుగ్‌రాజ్‌కు ఇద్దరు అక్కలు, ఓ సోదరుడు. వాళ్లది పేద కుటుంబం. తండ్రి 50 కిలోల సిమెంట్ బస్తాలు, పళ్ల సంచులు మోసేవాడు. కానీ ఆదాయం అంతంతమాత్రమే. చిన్నప్పటి నుంచి జుగ్‌రాజ్ కూడా తండ్రికి సాయం చేసేవాడు. దేశ సరిహద్దు వద్ద బీటింగ్ రిట్రీట్ కార్యక్రమాన్ని చూసేందుకు వచ్చే సందర్శకులకు జాతీయ పతాకాలు, నీళ్ల సీసాలను అతను విక్రయించేవాడు. కానీ జుగ్‌రాజ్‌లోని అథ్లెటిక్ నైపుణ్యాలు అతని కథను మార్చాయి. అట్టారీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హాకీలో శిక్షణ ఇచ్చే కోచ్ నవ్‌జీత్ సింగ్.. జుగ్‌రాజ్‌లోని నైపుణ్యాలను గుర్తించాడు. పొద్దున, మధ్యాహ్నం ప్రాక్టీస్ చేస్తూనే.. సాయంత్రం వెళ్లి అతను జెండాలు అమ్మేవాడు. రాత్రి ఆలస్యమైనా మళ్లీ ఉదయాన్నే అందరికంటే ముందుగా ప్రాక్టీస్‌కు హాజరయ్యేవాడు. క్రమంగా ఆటపై పట్టు సాధించిన జుగ్‌రాజ్ అంతర్ జిల్లా టోర్నీల్లో రాణించాడు. 2009లో బాబా ఉత్తమ్ సింగ్ జాతీయ హాకీ అకాడమీలో చేరాడు. నెహ్రూ కప్‌లో ఆడాడు. ఫిట్‌నెస్ పరంగా జుగ్‌రాజ్‌కు తిరుగులేదు. అతని మోకాళ్లు చాలా బలంగా ఉంటాయి. దేశవాళీ టోర్నీల్లో, జూనియర్ స్థాయిలో సత్తాచాటిన జుగ్‌రాజ్ 2022లో సీనియర్ జట్టులో అడుగుపెట్టాడు. ఇప్పటివరకూ 56 మ్యాచ్‌ల్లో 16 గోల్స్ కొట్టాడు. అతనో వైవిధ్యమైన ఆటగాడు. ఈ డిఫెండర్ సెంటర్ బ్యాక్‌లోనూ, ఫుల్‌బ్యాక్‌లోనూ ఆడగలడు. నావికా దళానికి చెందిన అతను డ్రాగ్‌ఫ్లికర్‌గానూ సత్తాచాటుతున్నాడు. ఒకప్పుడు కొత్త కిట్‌ను పక్కనే పెట్టుకుని పడుకున్న జుగ్‌రాజ్.. ఇప్పుడు గ్రామంలో యువ ఆటగాళ్లకు కిట్లు అందిస్తున్నాడు. 30 ఏళ్లు కూలీగా బస్తాలు మోసిన అతని తండ్రి ఇప్పుడు సరిహద్దు చెక్‌పోస్టులో పనిచేస్తున్నాడు.

# నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్, ఆర్కేడ్ డెవలపర్స్ ఐపీఓలకు అనూహ్య స్పందన




దిల్లీ: నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థ నార్తర్న్ ఆర్క్ క్యాపిటల్ లిమటెడ్ ఐపీఓకు అనూహ్య స్పందన లభించింది. సోమవారం ప్రారంభమైన ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నేటితో ముగిసింది. చివరి రోజు నాటికి 110.71 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. రూ.777 కోట్లు సమీకరించేందుకు ఉద్దేశించిన ఈ ఐపీఓలో భాగంగా 2 కోట్ల షేర్లు అందుబాటులో ఉంచగా.. 237 కోట్ల బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా అత్యధికంగా 240.79 రెట్ల బిడ్లు అందుకుంది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా 142.28 ఎట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల పోర్షన్ 30.74 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఐపీఓలో భాగంగా షేరు ధరల శ్రేణిని రూ.249-263గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.277 కోట్లు కంపెనీ సమీకరిస్తోంది.

**ఆర్కేడ్ డెవలపర్స్**

రియల్ ఎస్టేట్ సంస్థ ఆర్కేడ్ డెవలపర్స్ ఐపీఓకు కూడా మంచి స్పందన లభించింది. చివరి రోజు నాటికి 106.40 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రూ.410 కోట్ల విలువైన 2.37 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా.. 252 కోట్ల బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబీ కోటా 163 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 162 రెట్లు, రిటైల్ పోర్షన్ 50 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. యాంకెర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.122.40 కోట్లను కంపనీ సమీకరించింది. ఐపీఓలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.121-128గా నిర్ణయించింది.

**వెస్టర్న్ క్యారియర్స్ ఐపీఓ**

లాజిస్టిక్స్ కంపెనీ వెస్టర్న్ క్యారియర్స్ (ఇండియా) ఐపీఓ 30.46 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. రూ.493 కోట్ల ఐపీఓలో భాగంగా 2 కోట్ల షేర్లను అందుబాటులో ఉంచగా.. 63 కోట్ల బిడ్లు దాఖలయ్యాయి. ఎన్ఐఐ కోటా 44.67 రెట్లు, క్యూఐబీ కోటా 27.99 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 25.77 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. యాంకెర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.148 కోట్లు సమీకరించింది. ఐపీఓల ధర శ్రేణి రూ.163-172గా కంపెనీ నిర్ణయించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com